ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

శుక్రవారం 17-04-2026 పేజీలు : 16




## నకిలీ పత్తి విత్తనాల పట్టివేత..

ముగ్గురు అరెస్ట్



2 పేజీలో

## అక్రమంగా ఫామ్ హౌస్ నిర్మాణాలు



- పట్టించుకోని అధికారులు
- గ్రామపంచాయతీ ఆదాయానికి గండి

12 పేజీలో...

## శాఖల సమన్వయంతో ప్రగతి వేగవంతం

- కొడిమ్యాలలో 99రోజుల ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమావేశం
- ప్రకృతి వ్యవసాయం, మహిళా భద్రతపై దృష్టి
- ఎంపీడీఓ స్వరూప

13 పేజీలో...

## 20న సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శన

### నస్తూరిపల్లి లో భారీ బహిరంగ సభ

కాటారం, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 20న జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని కాళేశ్వరం ప్రాజెక్టు ను సందర్శించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ , పలువురు జిల్లా ఉన్నతాధికారులు సీఎం పర్యటన సభస్థలిని, కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగమైన మేడిగడ్డ బ్యారేజ్ ని సందర్శిస్తారని కలెక్టర్ తెలిపారు. అలాగే కాటారం మండలం నస్తూరిపల్లిలో భారీ బహిరంగ సభలో వివిధ సంక్షేమ పథకాల కింద లబ్ధి పొందిన ప్రజలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపడతారని వివరించారు. ఈ మేరకు గురువారం నస్తూరిపల్లిలో సీఎం పాల్గొననున్న సభ స్థలాన్ని పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేపట్టాలని వివిధ విభాగాల అధికారులకు ఆదేశాలిచ్చారు. భారీ ఎత్తున బందోబస్తు నిర్వహించాలని పోలీసులకు ఎస్పీ సూచనలు చేశారు. వారి వెంట కాటారం డిఎస్పి సూర్యనారాయణ, ఎంపీడీవో అడ్డూరి బాబు , తాసిల్దార్ నాగరాజు, మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

### సమస్యలతో సాగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

# మండల స్థాయి సమావేశం!

- గ్రామాల్లో నెలకొన్న తీవ్ర సమస్యలతో అధికారులను నిలదీసిన ప్రతిపక్ష పార్టీ సర్పంచులు
- ఎంపీ ,ఎమ్మెల్యే ఎన్నికల్లో పెంట్లవెల్లి గ్రామ ప్రజలు మంత్రికి ఓట్లు వేయలేదా?
- పెంట్లవెల్లి గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్
- సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం!
- పెంట్లవెల్లి ఎంపీడీవో నాగేందర్



కొల్లాపూర్ ఏప్రిల్ 16 : (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి గ్రామ శివారులో ఉన్న మండల పరిషత్ కార్యాలయం ముందు ఉన్న రైతు వేదికలో గురువారం మండల ఎంపీడీవో నాగేందర్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెంట్లవెల్లి మండలనీ చెందిన వివిధ గ్రామాల సర్పంచ్లు ఉపసర్పంచులు ,వార్డు మెంబర్లు మాజీ సర్పంచులు మాజీ వార్డ్ నెంబర్లు వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు.

2 పేజీలో...

## కలెక్టర్ ఎదుట మహిళ ఆత్మహత్యాయత్నం

మునగాల ఎప్రిల్6 (విజన్ ఆంధ్ర) ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని ఆవేదనతో ఓ మహిళ జిల్లా కలెక్టర్ ఎదుట పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. వివరాల ప్రకారం, మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన కోట సునీత ప్రభుత్వపు ఇందిరమ్మ ఇల్లు పథకం కింద తనకు ఇల్లు మంజూరు చేయాలని పలుమార్లు అధికారులను కోరినా స్పందన లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురైన మహిళ ఈ చర్యకు పాల్పడినట్లు తెలిసింది. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల స్థాయి సమావేశంలో పాల్గొన్న కలెక్టర్‌ను కలిసి తన సమస్యను వివరించేందుకు వచ్చిన ఆమె, న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ అక్కడే పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి యత్నించింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఆమెను అడ్డుకుని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించి ప్రాణాపాయం తప్పించారు.



సునీత మందు తాగే క్రమంలో డబ్బా ను నివారించే సమయంలో పక్కనున్న కలెక్టర్ అంగరక్షకుడు తోపాటు కల్పవ గ్రామానికి చెందిన లక్ష్మయ్య కన్నుల్లో పురుగుమందు పడడంతో వారు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనతో రైతు వేదిక వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం కోట సునీత ఇదివరకే 2008లో ఇందిరమ్మ ఇల్లు పొందినట్లు గృహ నిర్మాణ శాఖ రికార్డుల్లో ఉన్నందున ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం లేదని అధికారులు తెలిపారు..

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి పకడ్బందీ చర్యలు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి
- కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్ భూ భారతి పైలట్ పోర్టల్ ప్రాజెక్ట్ అమలు పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



14 పేజీలో...



## ప్రజల దాహార్తిని తీర్చాలనే లక్ష్యంతో చలివేంద్రం ఏర్పాటు

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 16, (విజన్ ఆంధ్ర) : ప్రజల దాహార్తిని తీర్చాలనే లక్ష్యంతో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు బిఆర్ఎస్ సీనియర్ నేత వేల్పుల గట్టయ్య అన్నారు. గురువారం చిల్పూరు మండలంలోని పల్లగుట్ట గ్రామ పంచాయతీ కార్యాలయ పరిధిలో గ్రామస్థులతో కలిసి చలివేంద్రం ప్రారంభించారు. ఈసందర్భంగా గట్టయ్య మాట్లాడుతూ సాటి మనిషికి సహాయం చేయడంలోని ఆనందం మరెందులోనూ దొరకదని అన్నారు. ప్రజాసేవ చేయాలంటే పదవులు ముఖ్యం కాదని తెలిపారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ వారి కష్ట సుఖాలలో పాలుపంచుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గ్రామ ప్రజల దీవెనలతో రానున్న రోజుల్లో మరిన్ని స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో కన్నెబోయిన మల్లేష్, గుర్రపు యాదగిరి, చల్లారపు శ్యామ్ సుందర్ రెడ్డి, బత్తిని శ్రీను, జేడీ సంపత్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా గర్భిణి ఇస్త్రీలకు శ్రీమంతం



గాదిగూడ, ఏప్రిల్ 16(విజన్ ఆంధ్ర): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల కేంద్రంలో ఘనంగా జరిగింది.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సభకు హాజరైన స్థానిక తాసిల్దార్,సత్యనారాయణ రెడ్డి,ఎమ్పెై రమ్యా పాల్గొని మాట్లాడారు.ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన గర్భిణి ఇస్త్రీలకు శ్రీమంత కార్యక్రమంలో గర్భిణీలకు కానుకలు అందజేశారు.కార్యక్రమంలో జాదవ్ సుబద్ర,సిడం సునీత,ఝురి పిహెచ్ సీ హెచ్ ఈ వీందర్ రాథోడ్,ఏవో యాకన్నా, అంగన్వాడీ సిబ్బంది, హెల్త్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాల పట్టివేత..

## ముగ్గురు అరెస్ట్

బెల్లంపల్లి ఏప్రిల్16 విజన్ఆంధ్ర : అక్రమంగా తరలిస్తున్న నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు పట్టుకొని ముగ్గురిని అరెస్టు చేశారు. తాండూర్ పోలీస్ స్టేషన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీసీపీ భాస్కర్ వెల్లడించారు.

బెల్లంపల్లి నుంచి తాండూర్‌కు ఆటోలో నకిలీ పత్తి విత్తనాలు తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు తాండూర్ మండలం బోయపల్లి బోర్డు సమీపంలో ఎస్ఐ ప్రసాద్ రావు, వ్యవసాయ అధికారిణి సుష్మా సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా కనిపించిన ఆటోను ఆపి పరిశీలించగా నకిలీ పత్తి విత్తనాలు బయటపడ్డాయి. ఈ కేసులో బోయపల్లి బోర్డుకు చెందిన పూస సుబ్బారావు, తాండూర్‌కు చెందిన సమయ్య అనే ఇద్దరు కొనుగోలుదారులు, ఆటో డ్రైవర్ మగ్దూం ను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. వారి వద్ద నుంచి 150 కేజీల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. వీరు కర్నూలుకు చెందిన గుట్టుపల్లి శ్రీనివాస్ వద్ద నుంచి విత్తనాలు కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ దందా వెనుక ఉన్న ప్రధాన సూత్రధారి పరారీలో ఉన్నాడని, అతన్ని త్వరలోనే పట్టుకుంటామని డీసీపీ తెలిపారు. తక్కువ ధరలకు నకిలీ విత్తనాలు తీసుకువచ్చి రైతులకు అధిక ధరలకు అమ్ముతున్నారని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే బిల్లు తీసుకుని విత్తనాలు కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాలతో దిగుబడి దెబ్బతిని నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై సమాచారం ఉంటే పోలీసులకు లేదా వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

ఈ కేసును ఛేదించడంలో సహకరించిన తాండూర్ పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులను డీసీపీ అభినందించారు.

కార్యక్రమంలో ఎసిపి కిరణ్ కుమార్, సిఐ దేవయ్య, ఎస్ఐ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సి.ఓ.ఈ విద్యార్థులకు జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

బెల్లంపల్లి ఏప్రిల్ 16 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సి.ఓ.ఈ) బెల్లంపల్లి విద్యార్థులు జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది.

పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న డి. విశ్వతేజ, బి. రిషేంద్ర వర్మలు మార్చి 7 నుంచి 9 వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో నిర్వహించిన 69వ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-14 సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు తరపున అద్భుత ప్రతిభ కనబరిచారు. వారి కీలక ప్రదర్శనతో జట్టు గోల్డ్ మెడల్ (మొదటి స్థానం) సాధించింది.

ఈ విజయంతో వారు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికై, ఢిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో ఈ నెల 16 నుంచి 22 వరకు జరగనున్న జాతీయస్థాయి అండర్-14 సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నారు.

విద్యార్థుల ప్రతిభపై పాఠశాల ప్రిన్సిపాల్ ఆకిడి విజయసాగర్ అభినందనలు తెలిపారు. జాతీయస్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన చేసి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలు చదువుతో సమానమని విద్యార్థులకు సూచించారు.



వైస్ ప్రిన్సిపాల్ తన్నీరు గోపి మాట్లాడుతూ సాఫ్ట్‌బాల్ క్రీడలో మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. జెడ్ఓ గిరిజ మేడం, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎండి యాకూబ్, డీసీఓ, డీఈఓ యాదయ్యలు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వాహనం, ముచ్చుకుర్తి రాజశేఖర్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

# సమస్యలతో సాగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం!

- గ్రామాల్లో నెలకొన్న తీవ్ర సమస్యలతో అధికారులను నిలదీసిన ప్రతిపక్ష పార్టీ సర్పంచులు
-ఎంపీ ,ఎమ్మెల్యే ఎన్నికల్లో పెంట్లవెల్లి గ్రామ ప్రజలు మంత్రికి ఓట్లు వేయలేదా?
- పెంట్లవెల్లి గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్
- సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం!
- పెంట్లవెల్లి ఎంపీడీవో నాగేందర్

కొల్లాపూర్ ఏప్రిల్ 16 : (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి గ్రామ శివారులో ఉన్న మండల పరిషత్ కార్యాలయం ముందు ఉన్న రైతు వేదికలో గురువారం మండల ఎంపీడీవో నాగేందర్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెంట్లవెల్లి మండలానికి చెందిన వివిధ గ్రామాల సర్పంచ్లు ఉపసర్పంచులు ,వార్డు మెంబర్లు మాజీ సర్పంచులు మాజీ వార్డ్ నెంబర్లు వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ముందుగా అధికారులు శాఖల వారీగా వారి నివేదికను సభకు చదివి వినిపించారు ,అలాగే శాఖల వారీగా ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకెళ్లాలని గెలుపొందిన సర్పంచులను వార్డ్ మెంబర్లను వాళ్లు కోరారు. అనంతరం మాధవస్వామి నగర్ సర్పంచ్ కంటే వెంకటస్వామి తన గ్రామానికి మహిళా సమైక్య భవనం ఎందుకు మంజూరు చేయలేకపోయారని వెలుగు ఏపిఎం అధికారిని ప్రశ్నించాడు, అలాగే గోపులాపూర్ సర్పంచ్ మాట్లాడుతూ, తన గ్రామంలో ఒకరు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఉన్న పూరిగుడిసెను తొలగించి ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేశారని ,వాళ్లకు నేటి వరకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని తక్షణమే రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం వాళ్లకు ఇందిరమ్మ ఇంటి బిల్లును మంజూరు చేయాలని ఆమె అధికారులు కోరారు. అలాగే పెంట్లవెల్లి సర్పంచ్ మాట్లాడుతూ, పెంట్లవెల్లి గ్రామంపై మంత్రిగారికి ప్రేమ తక్కువైందని, ఎందుకు పెంట్లవెల్లి గ్రామం పై చిన్నచూపు చూపుతున్నారని, పదివేల పైచిలుకున్న జనాభాకు నేటి వరకు ఇంద్రమ్మ ఇండ్లను మంజూరు చేయలేకపోయారని కేవలం బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన సర్పంచి ఇక్కడ గెలుపొంది అనే కారణంతో ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వలేకపోతున్నాడని, అలాగే మహిళా సమైక్య భవనం, ఇతర శాఖల భవనాలను కూడా మంజూరు చేయలేకపోతున్నాడని, మా పెంట్లవెల్లి ప్రజలు ఎంపీ ఎమ్మెల్యే లకు ఓట్లు వేయలేదా అని ఆమె ఎంపీడీవో అధికారి ముందు మంత్రిని సూటిగా ప్రశ్నించింది. పెంట్లవెల్లి సర్పంచ్ గా మా గ్రామ ప్రజలు 1500 పైచిలుకు ఓట్లతో నన్ను గెలిపించారని అలాంటి గ్రామ ప్రజలు రోజు గ్రామపంచాయతీ వద్దకు వచ్చి ఇంద్రమ్మ ఇండ్లను ఎప్పుడు మంజూరు చేస్తారని ,అలాగే వితంతు, వికలాంగులకు కొత్త పెన్షన్లు ఎప్పుడు వస్తాయని అడిగి వెళ్తున్నారని. తక్షణమే పెంట్లవెల్లి గ్రామంలో ఉన్న మంచినీటి సమస్య అలాగే ఇతర సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆమె ఎంపీడీవోను కోరారు. తడకల వారి తండా లో చిన్నపాటి సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలను పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ అధికారు.కొందరు ప్రతిపక్ష పార్టీ నుండి గెలుపొందిన వార్డు మెంబర్లు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విషయంలో అధికార పార్టీకి చెందిన వ్యక్తులకే ఇండ్లను ఇస్తున్నారని, ప్రతిపక్ష నాయకులకు చెందిన కార్యకర్తలకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను నిలిపి వేస్తున్నారని, చెక్కుల పంపిణీ విషయంలో తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్రోటోకాల్ లేని వ్యక్తులతో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేపిస్తున్నారని అలాంటివి జరగకుండా అధికారులు చూసుకోవాల్సిన బాధ్యత ఉందని వాళ్ళు అన్నారు. ఎంపీడీవో నాగేందర్ మాట్లాడుతూ, మీ సమస్యలను జిల్లా స్థాయి అధికారుల దృష్టికి అలాగే మంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఆయన సభలో తెలిపాడు. కార్యక్రమంలో పెంట్లవెల్లి రెవెన్యూ అధికారి, స్థానిక ఎస్సై, వివిధ శాఖలకు చెందిన అధికారులు వివిధ గ్రామాల నుండి హాజరైన సర్పంచులు ఉపసర్పంచ్ లో వార్డు మెంబర్లు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## 10వ వార్డులో బోర్ మోటార్ ప్రారంభం

బెల్లంపల్లి, ఏప్రిల్ 16 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 10వ వార్డులో నూతన బోర్ మోటార్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి ఆదేశాల మేరకు, లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి సహకారంతో వార్డ్ కౌన్సిలర్ దికొండ పద్మ–రాయలింగు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై బోర్ మోటార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

## అగ్నిమాపక శాఖ సిబ్బంది రక్తదానం...



బోధన్, ఏప్రిల్16 (విజన్ ఆంధ్ర) : బోధన్ అగ్ని మాపక సిబ్బంది రక్తదానం చేశారు. ఏప్రిల్ 14నుండి 20వరకు అగ్ని మాపక శాఖ వారోత్సవాలలో భాగంగా గురువారం పట్టణంలోని లయన్స్ జనరల్ ఆసుపత్రి సిబ్బంది సహకారంతో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అగ్ని మాపక శాఖ సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి సుభాష్, సిబ్బంది వంశీ కృష్ణ రెడ్డి, రాజశేఖర్, వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి..

మరిపెడ, విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో వెలుగు చూసింది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మరిపెడ మున్సిపాలిటీకి చెందిన తమ్మనబోయిన వీరన్న (44) స్థానిక నల్ల చెరువులో చేపల వేటకు వెళ్లి నాలుగు రోజులైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో వారి కుటుంబ సభ్యులు గాలించిన ఫలితం లేకపోయింది,గురువారం ఉదయం చెరువు పక్కన ఉన్న రైతులు వీరన్న శవాన్ని గుర్తించి వారి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. మరిపెడ ఎస్సై కోటేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకొని, పంచనామా చేసిన అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది,

## పెయింటింగ్ వేస్తుండగా విద్యుత్ షాకు గురై పెంటర్ కి తీవ్ర గాయాలు

**పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజిఎంకు తరలింపు**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 16 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని జ్యోతి నగర్ కాలనీలో ఓ ఇంటికి పెయింటింగ్ వేయడానికి వచ్చిన పెంటర్ మేక హరీష్ తండ్రి మొగిలి వయస్సు 27సంవత్సరాలు గ్రామం మల్లంపల్లి అను అతను విద్యుత్ షాక్ గురై తీవ్ర గాయాలతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా వివరాల్లోకి వెళితే గురువారం రోజున ఉదయం జ్యోతి నగర్ కాలనీలో ఒక ఇంటికి పెయింటింగ్ వేయడానికి మేక హరిష్ కూలి పనికి వచ్చాడు ఇంటి వెనకాల 13 కెవి విద్యుత్ లైన్ ఉండడంతో ఇంటి యజమాని,పెయింటర్ హరీష్ గమనించకపోవడంతో విద్యుత్ వైర్లు తగిలి విద్యుత్ షాక్ కి గురయ్యాడు.విద్యుత్ షాక్ తగిలి కాలిన గాయాలతో అపస్మారక స్థితిలో బంగ్లా పైనుంచి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి.విద్యుత్ షాకు గురై తీవ్ర గాయాల పాలైన హరీష్ ను వెంటనే హుస్నాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స చేసి అతని పరిస్థితి విషమంగా ఉండడంతో 108లో వరంగల్ ఎంజీఎం కు తరలించారు.రోజు కూలి పని చేసుకునే బ్రతికే నిరుపేద కుటుంబానికి చెందిన హరీష్ తీవ్ర గాయాల పాలై అపస్మారక స్థితిలో ఉండడంతో అతని పరిస్థితిగా విషమంగా ఉందని అతని కుటుంబాన్ని ఆదుకోవాలని హరీష్ కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



## తెలంగాణ సాంస్కృతిక జెండా.. 'దరువు' పాతికేళ్ల పండగ!

**– ఏప్రిల్ 20న రవీంద్రభారతిలో 'దరువు జాతర'..**

**పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర): తెలంగాణ మట్టి వాసనను, ఉద్యమ చైతన్యాన్ని తన పాటతో, ఆటతో ప్రపంచానికి చాటిన 'దరువు' తెలంగాణ సాంస్కృతిక చైతన్య వేదిక రజతోత్సవ సంబరాలకు సిద్ధమైంది. ఈ నెల 20న హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా జరగనున్న 'దరువు జాతర'ను జయప్రదం చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. గురువారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో దరువు జాతర గోడ పత్రికను (పోస్టర్‌ను) మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వ పోరాటంలో కళాకారుల పాత్ర మరువలేనిదని కొనియాడారు.

కళాకారుల మహాసమ్మేళనం:

పాతికేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఈ జాతరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది కళాకారులు తరలిరావాలని మంత్రి కోరారు.?సాంస్కృతిక వారధి: దరువు సంస్థ గత 25 ఏళ్లుగా కళలను కాపాడుతూ, కళాకారులకు అండగా నిలుస్తోందని, ఈ వేడుకలు తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.? ప్రభుత్వ మద్దతు: తెలంగాణ కళలను, కళాకారులను గౌరవించడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు.? "తెలంగాణ ఉద్యమ సమయంలో దరువు వినిపించిన గొంతుక మరువలేనిది. 25 ఏళ్లుగా సామాజిక చైతన్యం కోసం శ్రమిస్తున్న దరువు సంస్థకు, అందులోని కళాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది."--- మంత్రి జూపల్లి కృష్ణారావు. ఈ కార్యక్రమంలో దరువు వ్యవస్థాపకులు దరువు ఎల్లన్న, రాష్ట్ర అధ్యక్షులు దరువు అంజన్న, సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు కాజా పాషా తదితరులు పాల్గొన్నారు. రవీంద్రభారతిలో జరగబోయే ఈ ఉత్సవం కళాకారుల ఐక్యతకు నిదర్శనంగా నిలవాలని వారు ఆకాంక్షించారు.

# ప్రజా సౌకర్యాలే పరమావధి.. జల కష్టాలకు చెక్‌పెడదాం!

**- రూ. 2.04 కోట్లతో వాటర్, డ్రైనేజీ పనుల వేగవంతం:**

**జలమండలి అధికారులతో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ సమీక్ష**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడంతో పాటు, మురుగునీటి సమస్య లేని పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు ఆయన నడుం బిగించారు. గురువారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జలమండలి అధికారులతో కలిసి నియోజకవర్గవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.

అభివృద్ధి బాటలో కుత్బుల్లాపూర్



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సుమారు రూ. 2.04 కోట్ల భారీ అంచనా వ్యయంతో నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ (ఖ+ఙ), తాగునీటి పైప్‌లైన్ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కాలనీలు, బస్తీలలో ఇప్పటికే కొనసాగుతున్న పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.

ముందస్తు ప్రణాళిక.. శాశ్వత పరిష్కారం

నియోజకవర్గంలో రోజురోజుకూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన ఉండాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా: నీటి ఎద్దడి నివారణ: ముంచుకొస్తున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకుండా రిజర్వాయర్ల ద్వారా నీటి సరఫరాను క్రమబద్ధీకరించాలి. కొత్త రిజర్వాయర్లు: భవిష్యత్తు అవసరాలను గుర్తించి, అవసరమైన చోట కొత్త రిజర్వాయర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి.

మురుగు రహిత నియోజకవర్గం:

డ్రైనేజీ పైప్‌లైన్ల మరమ్మతులు, కొత్త లైన్ల అనుసంధానం ద్వారా ప్రతి బస్తీని మురుగు సమస్య లేని ప్రాంతంగా మార్చాలి.

అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

ప్రజల అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేస్తూ, నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయడంలో అలసత్వం వహించరాదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జలమండలి జీఎంలు మాధవి, పరిమళ, వివిధ సెక్షన్ల డీజీఎంలు, మేనేజర్లు, ఎమ్మెల్యే ముఖ్య అనుచరులు పాల్గొన్నారు. ప్రజల పక్షాన నిలబడి, మౌలిక వసతుల కల్పనలో ఎమ్మెల్యే చూపుతున్న చొరవపై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కట్టమైసమ్మ చెరువులో ఆటో డ్రైవర్ మృతదేహం లభ్యం

### -అనుమానాస్పద స్థితిలో సాయిలు మృతి..
### -సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన



సూరారం, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. స్థానిక కట్టమైసమ్మ లింగం చెరువులో ఓ వ్యక్తి మృతదేహం లభ్యమవ్వడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

మృతుడు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన సాయిలు (48) గా గుర్తించారు. వృత్తిరీత్యా ఆటో డ్రైవర్ అయిన సాయిలు, ప్రస్తుతం సూరారం కాలనీలోని దయానంద్ నగర్‌లో నివాసం ఉంటున్నాడు. గత కొంతకాలంగా ఇక్కడే ఉంటూ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న సూరారం పోలీసులు మృతదేహాన్ని చెరువులో నుండి వెలికితీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. సాయిలు చెరువులో పడి ప్రమాదవశాత్తు మరణించాడా? లేక ఆత్మహత్య చేసుకున్నాడా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు.

ఒక్కసారిగా సాయిలు మృతి చెందడంతో దయానంద్ నగర్ కాలనీలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పిస్తా

### - సర్పంచ్ ఎం.నార్య నాయక్

గద్వాల ఏప్రిల్ 16 ( విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పెద్దతండ గ్రామంలోని ఉపాధి హామీ పథకంలో భాగంగా జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒకరికి గ్రామంలో పని కల్పిస్తా మని గ్రామ సర్పంచ్ ఎం.నార్య నాయక్ తెలిపారు. ఎండాలు ఎక్కువగా ఉ ండడం వలన తగు జాగ్రత్తలు తీసు కుంటూ పని చేయాలని అన్నారు .వడదెబ్బ, డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండటానికి రోజుకు 3-4 లీటర్ల నీరు, మజ్జిగా, నిమ్మ రసం త్రాగాలని అన్నారు. అలాగే ఉపాధి హామీ పని చేస్తున్నా ప్రతి ఒక్కరికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కూరగాయ వ్యాపారస్తులను మోడల్ మార్కెట్లోకి మార్చాలి..?

## నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి..

మరిపెడ, విజన్ ఆంధ్ర : వీధుల్లో ఉన్న చిరు కూరగాయ వ్యాపారస్తుల్ని వెంటనే మోడల్ మార్కెట్ లోకి మార్చాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు,

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న మోడల్ మార్కెట్ ను సిపిఐ బృందం సందర్శించిన అనంతరం నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. కోట్ల రూపాయలు వెచ్చించి 2022లో అందుబాటులోకి తెచ్చిన మోడల్ మార్కెట్ ని కూరగాయ వ్యాపారస్తులు కొన్ని రోజులు మాత్రమే ఉపయోగించుకొని తిరిగి వీధుల్లో వ్యాపారం చేయడం వలన వాహనదారులు, షాప్ వ్యాపారస్తులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. నూతన పాలకమండలి దృష్టిసారించి నిరుపయోగంగా ఉన్న మోడల్ మార్కెట్ ను వ్యాపారస్తులు ఉ పయోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని , అదేవిధంగా చేపలు అమ్ముకునే వారికి కూడా అదే మార్కెట్లో కొంత స్థలం కేటాయించాలని



కోరారు, సంత నుండి బయటకు వెళ్లడానికి వెనుక వైపు ఉన్న దారిని తిరిగి ఉపయోగం లోకి తీసుకు రావడం పై దృష్టి పెట్టాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, తురక రమేష్ తదితరులు పాల్గొన్నారు,

# పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలి

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో/కూసుమంచి, (ఏప్రిల్ -16): ఖమ్మం జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణతో గ్రామాలలో సమగ్ర మార్పు తీసుకురావాలని , సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని విజయరామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి ప్రతిష్టాత్మకంగా 99 రోజుల "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలోని ప్రతి అంశాన్ని జిల్లాలో ఇప్పటి వరకు విజయవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు.

### స్థానిక నాయకత్వం సమన్వయం తోనే అభివృద్ధి....

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఏప్రిల్ 2న గ్రామ స్థాయి కార్యక్రమాలు , అదే విధంగా మండల కేంద్రాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇటీవల గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని ముఖ్యమంత్రి సూచించారని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఉన్న సమస్యలను స్థానిక నాయకత్వంతోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పెండింగ్ నిధులను విడుదల చేసిందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి పరిష్కరించాలని, ముఖ్యంగా శానిటేషన్, వీధి దీపాల నిర్వహణ, మల్టీ పర్పస్ వర్కర్లకు సమయానికి వేతనాల చెల్లింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద



ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేయగా, ఖమ్మం జిల్లాకు సుమారు 16 వేల 500 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో 2800 ఇళ్లు పూర్తయ్యాయి , తొందరలోనే సుమారు 10 వేల ఇళ్లు ప్రారంభోత్సవానికి సిద్ధమవుతాయని చెప్పారు. కూసుమంచి మండలంలో 690 ఇళ్లు మంజూరు కాగా, ఇంకా ప్రారంభం కాని 43 ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించేలా సర్పంచులు, స్థానిక నాయకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు.

కూసుమంచి మండలంలో కొత్త జూనియర్ కాలేజీ, 100 పడకల ఆసుపత్రి నిర్మాణాలకు పునాది పడిందని, అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మండలాన్ని ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్, కూసుమంచి మండల ఇన్చార్జి ఎంపీడీవో రాజారావు, తహసీల్దార్ సైదులు, అగ్రికల్చర్ ఆఫీసర్ వాణి, హెచ్ ఓ అపర్ణ, ఎంఈఓ వీరస్వామి, ఐసిడిఎస్ ఉమా, వైద్యాధికారి డాక్టర్ సాయి, వెటర్నరీ డాక్టర్ నీలకంఠం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ -- 2026 కార్యక్రమం నిర్వహణ రోడ్డు ప్రమాదాల తగ్గింపే లక్ష్యం

### - ఎస్సై కిరణ్ కుమార్

బెల్లంపల్లి, ఏప్రిల్ 16 విజన్ ఆంధ్ర : రోడ్డు ప్రమాదాలను తగ్గిస్తూ ప్రజల ప్రాణ భద్రతను కాపాడడం లక్ష్యంగా "అరైవ్ అలైవ్ -- 2026" కార్యక్రమాన్ని రెండో దశలో నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్‌పర్సన్ ముఖ్య అతిథులుగా హాజరై పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల తగ్గింపు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంపు, సురక్షిత ప్రయాణం ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

ముఖ్య కూడళ్ల వద్ద సైన్‌బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు.




లేన్ డిసిప్లిన్ డ్రైవ్‌లో భాగంగా తప్పుగా ఓవర్‌టేకింగ్ చేసే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎడమ లేన్‌లో ప్రయాణాన్ని తప్పనిసరి చేస్తామని స్పష్టం చేశారు.

హెల్మెట్ అమలు కోసం ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ పాఠశాలలు, కళాశాలలు, మార్కెట్ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే సీట్‌బెల్ట్ అమలుపై కూడా ప్రధాన కూడళ్ల వద్ద తనిఖీలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

మద్యం సేవించి వాహనం నడపకుండా నిరోధించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ, బ్రీత్ అనలైజర్ పరీక్షలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

ప్రజల భద్రత, ప్రాణ రక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ వినియోగించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు.

మున్సిపల్ కమిషనర్ సంపత్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసులు చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కుత్బుల్లాపూర్‌లో అట్టహాసంగా

# 'ఒలింపియన్ సర్కస్' ప్రారంభం

### -రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ కే.ఎం. గౌరీష్, యువ నాయకులు కూన గిరిధర్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర): నగరవాసులను, చిన్నారులను అలరించేందుకు అద్భుత విన్యాసాలతో 'ఒలింపియన్ సర్కస్' సిద్ధమైంది. చింతల్ ప్రాంతంలోని కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన ఈ సర్కస్‌ను గురువారం నాడు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 131వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కే.ఎం. గౌరీష్ డివిజన్ యువ నాయకులు కూన గిరిధర్ హాజరయ్యారు. వారు జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేయడం ద్వారా ప్రదర్శనలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి డిజిటల్ యుగంలో ఇలాంటి ప్రత్యక్ష కళా ప్రదర్శనలు మానసిక ఉల్లాసానికి ఎంతో అవసరమని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వేడుకలో డివిజన్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, అక్బర్, భగవాన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రమేష్, బజార్ రెడ్డి, చందు, సూరిబాబు, అరుణ లత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నిర్వాహకులు వెంకటరెడ్డి అతిథులందరికీ సాదర స్వాగతం పలికి, సర్కస్‌లోని ప్రత్యేక ఆకర్షణలను వివరించారు.

అంతర్జాతీయ స్థాయి విన్యాసాలు.చిన్నారులను ఆకట్టుకునే జోకర్ల ప్రహసనాలు. సాహసోపేతమైన ఫీట్లు, మ్యాజిక్ షోలు. వేదిక: మున్సిపల్ ఆఫీస్ గ్రౌండ్, కుత్బుల్లాపూర్. సమయం: ప్రతిరోజూ నిర్ణీత ప్రదర్శనలు ఉంటాయి.?ప్రారంభోత్సవ వేడుకతో కుత్బుల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. చింతల్ నివాసితులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రారంభ వేడుకను వీక్షించారు

# మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయిస్తాం

### -ఐజ కాంగ్రెస్ పార్టీ నాయకులు



అలంపూర్ ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లాలో ఐజ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నందు మొక్కజొన్న కేంద్రంలో ఐజ కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు.

మొక్కజొన్న రైతుల సమస్యను అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ నేతృత్వంలో రాష్ట్ర సహకార మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి వెంటనే ఇక్కడ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో లెక్కకు మించిన దాన్యపురాశులు ఉన్నాయి అయినా అధికారుల సమన్వయంతో వెంటనే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తామని అయిజ సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, 19 వ వార్డు కౌన్సిలర్ షేక్షావలి ఆచారి, డిసిసి అధికార ప్రతినిధి మైనర్ బాబు, 16వ వార్డ్ కౌన్సిలర్ మద్దిలేటి, కాంగ్రెస్ నాయకులు మాల మల్లికార్జున్, కె వీరేష్, బసవరాజ్, రవీందర్, రఫీ, ఫిరోజ్ , షాలు,ఢిల్లీ మాసుమ రైతులకు హామీ ఇచ్చారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల స్థాయి సమీక్ష సమావేశం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ శ్రీలక్ష్మి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 16 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం రోజున ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ మండలంలోని వివిధ విభాగాల మండల అధికారులతో మండల స్థాయి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ శ్రీలక్ష్మి ప్రత్యేక అధికారిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో రామగిరి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వము ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పనుల వివరాలు తెలిపారు. అడిషనల్ కలెక్టర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ప్రభుత్వ కార్యక్రమాలను, నిర్దేశించిన పనులను అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డీవో వి.రామ్మూర్తి, తహసీల్దార్ లక్ష్మారెడ్డి, ఎక్సైజ్ ఎస్సై సరిత,ఎంపీఓ



మోహన్ నాయక్ మండల అన్ని విభాగాల అధికారులు, ప్రజా ప్రతినిధులు,సర్పంచులు, రైతు సంఘం నాయకులు మహిళా సమాఖ్య అధ్యక్షులు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్

### ?జగద్గిరిగుట్ట డివిజన్‌లో పాదయాత్ర.. సిసి రోడ్డు పనుల పరిశీలన

?జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర): నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ స్పష్టం చేశారు. గురువారం డివిజన్ పరిధిలోని మగ్దూం నగర్ నుండి బీరప్ప నగర్ వరకు ఆయన పాదయాత్ర నిర్వహించి, స్థానిక సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

**అభివృద్ధి పనుల పరిశీలన:**

ఈ సందర్భంగా మగ్దూం నగర్ నుండి బీరప్ప నగర్ వరకు నూతనంగా చేపడుతున్న సిసి రోడ్ల (జజ =శ్ఙుంం) నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. పాదయాత్రలో భాగంగా బస్తీ వాసులు పలు సమస్యలను కొలుకుల జగన్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా డ్రైనేజీ, విద్యుత్ దీపాల సమస్యలపై ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ..?"ప్రజల కష్టాలను తీర్చడమే నా బాధ్యత. పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్డు పనులను



యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం. విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తాను." అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ ఏఈ రాధాకృష్ణారెడ్డి, ప్రముఖ నాయకులు వేణు యాదవ్, మోహన్ రెడ్డి, నరేష్ రాజు, సంపత్ రెడ్డి, సునీల్ రెడ్డిలతో పాటు పెద్ద సంఖ్యలో బస్తీ వాసులు పాల్గొన్నారు.

# లంబాడీల ఐక్య వేదిక చేస్తున్నది పేరు మార్పు ఉద్యమం కాదు

- కేవలం పేరు చేర్పు ఉద్యమం మాత్రమే..
- జాదవ్ రమేష్ నాయక్ లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త..

మరిపెడ, విజన్ ఆంధ్ర : కమ్యూనికేషన్ గ్యాప్ కారణంగా కొంచెం ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది,

మాకుల భావసంగ్ బావా మ్యారమా భవానీ క్షేత్రం గురించి లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యం లో జరుగుతున్న ఉద్యమము పేరు మార్పు ఉద్యమం కాదు కేవలం పేరు చేర్పు ఉద్యమం మత్రమే అని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త ఆధ్వర్యం లో లంబాడీల ఐక్య వేదిక జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలపడం జరిగింది.

కొన్ని పుకార్ల వలన కొంచెం ఉద్రిక్తత వాతావరణం నెలకొంది, మాకుల జాతర, మజీర్ హాట్ జాతర, మజ్జి దేవేర్ జాతర జరగడానికి కారణం పుకార్లు మాత్రమేనని కొట్టి పారవేశారు.

ఈ రోజు మాకుల జాతర కు లంబాడీలు భావసంగ్ బావా ను మొక్కడనికి వస్తారు, అలాగే మ్యారమా భవాని నీ మొక్కకోని వస్తారు, కావున ఆ పేర్లను ఉన్న పేర్లకు అదనంగా చేర్చాలని మాత్రమే లంబాడీల ఐక్య వేదిక తరుపున పెరు చేర్పు ఉద్యమం చేస్తున్నాము అని తెలియచేశారు, ఇది మార్పు ఉద్యమం కాదు ఇది, కేవలం చేర్పు ఉ



ద్యమ మాత్రమే అని విలేకరుల సమావేశం లో చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమం లో డోర్నకల్ నియోజక వర్గ ఇంచార్జ్ ప్రవీణ్ నాయక్ బానోతు, మహబూబాబాద్ జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షులు బాసు నాయక్ గుగులోత్, మరిపెడ మండల జనరల్ సెక్రటరీ దేవేందర్ నాయక్, మరిపెడ మండల కార్యదర్శి అశోక్ నాయక్, మరిపెడ మండల సాంస్కృతిక కార్యదర్శి ప్రభాకర్ నాయక్,మరిపెడ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ నవీన్ నాయక్, మరిపెడ మండల జాయింట్ సెక్రటరీ రాజేష్ నాయక్ భూక్యా తదితరులు పాల్గొన్నారు,

## కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో 2026-27 విద్యా సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుండి మే నెల 7 వ తేదీ వరకు దోస్త్ (దూూ) ద్వారా ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని, ఈ నెల 30 నుండి వచ్చే నెల 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ ఇవ్వాలని, మే 14న మొదటి దశ సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. కళాశాలలో బి. ఎ, బి. కామ్ కంప్యూటర్ అప్లికేషన్స్, బి. ఎస్సీ ఫిజికల్ సైన్సెస్, బి.ఎస్సీ లైఫ్ సైన్సెస్, బి.ఎస్సీ హెల్త్ కేర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్, న్యాక్ "బి" గ్రేడ్ మరియు ఐ. ఎస్. ఓ గుర్తింపుతో, విశాలమైన తరగతి గదులు, ఆధునిక ప్రయోగ శాలలు, లైబ్రరీ, ఆటస్థలం, డిజిటల్ భోధన, అత్యున్నత అర్హతలు మరియు విశేష భోధనానుభవం గల అధ్యాపకులు, జిజ్ఞాస ప్రాజెక్టులు, క్షేత్ర పర్యటనల వంటి సహపాఠ్య కార్యక్రమాలు, ఎన్. ఎస్. ఎస్, గేమ్స్ అండ్ స్పోర్ట్స్, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల వంటి పాఠ్య ప్రణాళికేతర అంశాలు, నైపుణ్య శిక్షణ, ప్లేస్‌మెంట్ డ్రైవ్స్ వంటి విద్యార్థి పురోగతి కార్యక్రమాలు, గోల్డ్ మెడల్స్, స్కాలర్షిప్స్ వంటి ప్రోత్సాహక కార్యక్రమాలు తమ కళాశాల సొంతమన్నారు. తమ కళాశాల కోడ్ 3016 అని, దోస్త్ లో తమ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి చేరాలన్నారు. ఇతర వివరాలకు కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ డా. వి. శ్రీధర్ కుమార్ ను 80083 91979 నంబరు ద్వారా సంప్రదించవచ్చునన్నారు.

## అమర్ నాథ్ యాత్రికులకు ఫిట్నెస్ సర్టిఫికెట్ తప్పనిసరి

### - జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీ అమర్ నాథ్ యాత్ర-2026కు వెళ్లే యాత్రికులు తప్పనిసరి ఆరోగ్య ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రతి యాత్రికునికి తమ ఆరోగ్య పరిస్థితి, వయస్సు, శారీరక సామర్థ్యాన్ని పరిశీలించుకొని, సంబంధిత వైద్యుల ద్వారా ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలని, ఫిట్నెస్ సర్టిఫికెట్లు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, ఖమ్మం లోని రూమ్ నెం. 105 లా, ఫస్ట్ ఫ్లోర్ ఆరోగ్యశ్రీ రూమ్ లో జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఫిట్నెస్ సర్టిఫికెట్ కొరకు యాత్రికులు తమతో పాటు ఆధార్ కార్డు/గుర్తింపు పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, అవసరమైన వైద్య వివరాలు తీసుకురావాలని, ఇతర వివరాల కొరకు ఫోన్ నెంబర్: 8555862801 నందు సంప్రదించాలని మెడికల్ సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# దేశ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసే దిశగా మోదీ ప్రభుత్వం అడుగులు వేస్తుంది



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 16: మహిళా రిజర్వేషన్ బిల్లు, రాజ్యాంగ (131వ) సవరణ బిల్లు మరియు నియోజకవర్గాల పునర్విభజన డీలిమిటేషన్ వంటి కీలక బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడంపై భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 స్థానాలను 850కి పెంచాలని మోదీ ప్రభుత్వం యోచిస్తోందని, తాజా జనాభా లెక్కల ఆధారంగా ఈ పునర్విభజన ప్రక్రియ చేపట్టనున్నారు. దీనివల్ల మహిళా రిజర్వేషన్ల అమలు సులభతరం అవుతుందని, రాష్ట్ర అసెంబ్లీల పరిధి కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. ఇక దక్షిణాది ప్రజలను విపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారమే పునర్విభజన జరుగుతోందని, ఇది దొడ్డిదారిలో చేస్తున్న ప్రక్రియ కాదని ఆయన స్పష్టం చేశారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు, ఒకే విలువ అనే ప్రాథమిక సూత్రం అమలు కావాలంటే పునర్విభజన అనివార్యమని ఆయన పేర్కొన్నారు. మోడీ నాయకత్వం వ్యూహం మరియు నాయకత్వ పటిమ పై భారత ప్రజల్లో చెరగని విశ్వాసం ఉందని, ఈ మూడు కీలక బిల్లులు ప్రవేశపెట్టడంతో దేశ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసే దిశగా అడుగులు వేస్తున్న మోదీ ప్రభుత్వానికి ఈ సందర్భంగా కాంతారావు ధన్యవాదాలు తెలిపారు.

# నియంత్రించలేరా నియంత్రించకూడదా...!

### - అక్రమ ఇసుక దందాపై చర్యలేవి..?
### - అధికారులపై తీవ్ర ఆరోపణలు.
### - సీసీ రోడ్లు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దందా...



మరిపెడ, (చిన్న గూడూరు) విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలంలో అగాని అక్రమ ఇసుక రవాణా రోజు రోజుకీ విస్తరిస్తుండగా, దీనిని అరికట్టాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. బాధ్యతను ఒకరిపై ఒకరు నెట్టేస్తూ, చివరకు దందాకు మౌన మద్దతు ఇస్తున్నట్టుగా పరిస్థితులు మారాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల చోటుచేసుకున్న సంఘటన పరిస్థితుల తీవ్రతను స్పష్టంగా చూపుతోంది. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను వాగు వద్ద పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్న సమయంలో ఓ కాంగ్రెస్ నాయకుడు అక్కడికి చేరుకుని, సిబ్బందిపై దాడి చేయడానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అనంతరం ఒక ప్రజాప్రతినిధితో కలిసి సిబ్బందిని తోసివేసి, ట్రాక్టర్‌ను బలవంతంగా తీసుకెళ్లిన ఘటన చర్చనీయాంశంగా మారింది. అయినప్పటికీ, ఈ ఘటనపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈ విషయాన్ని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని ఎమ్మార్వోకు ఆదేశాలు ఇచ్చినట్టు సమాచారం. అయితే, ఆ ఆదేశాలు కూడా అమలుకాకపోవడం, అధికారుల వైఖరిపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. జాయింట్ కలెక్టర్ పలుమార్లు ఇసుక అక్రమ తవ్వకాలపై కఠినంగా వ్యవహరించాలని సూచించినప్పటికీ, ఎమ్మార్వో మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక పోలీసులు కూడా తమ బాధ్యతను నిర్వర్తించడంలో విఫలమవుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండలంలోనే బహిరంగంగా ఇసుక దందా జరుగుతుండగా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని, పక్క మండలాల్లోకి చిన్న గూడూరు పోలీసులు కొంతమంది ట్రాక్టర్లను లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ముందుగా 'మామూలు' చెల్లించిన వాహనాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం జరుగుతోందనే అనుమానాలకు బలం చేకూరుస్తోంది. సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమంగా ఇసుక తరలింపులు జరిపి, అదే ఇసుకను జిల్లా కేంద్రంలో అధిక ధరలకు విక్రయిస్తున్న దందా నిరాటంకంగా కొనసాగుతోందని సమాచారం. "కేవలం కొంతమంది నాయకుల వాహనాలకే అనుమతి" అనేలా ఒక అనధికార వ్యవస్థ నడుస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక ఎమ్మార్వో కార్యాలయ స్థాయిలో కూడా పారదర్శకత లేకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. అక్రమ రవాణాపై సమాచారం ఇస్తున్న వారి వివరాలను సైతం బయటపెడుతున్నారనే ఆరోపణలు పరిస్థితిని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. కింది స్థాయి సిబ్బంది అయిన ఆర్ఐలు, జీపీఓలు క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మొత్తంగా మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరులో అక్రమ ఇసుక దందా ఆగకపోవడానికి ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ జోక్యం,అమలు లోపాలు అన్న భావన బలపడుతోంది.వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,ఇసుక దందాను పూర్తిగా అరికట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం నిర్వహణ



దౌల్తాబాద్,ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర) : ప్రజల భాగస్వామ్యంతో గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశాన్ని మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో ఎండి.అఫ్జలుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, స్థానిక సర్పంచ్ ముచ్చుమర్రి అనురాధ రమేష్ ,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక పథకాలపై ప్రజలకు విస్తృత స్థాయి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాపాలనలో ప్రజల భాగస్వామ్యం పెంచడం, స్థానిక సమస్యలను గుర్తించడం, అభివృద్ధి ప్రాధాన్యతలను నిర్ణయించడం ఈ ప్రణాళిక యొక్క ముఖ్య లక్ష్యాలని వివరించారు.

ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలను నిరంతరంగా అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, సన్నాల పంటలకు బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ రుణాలు, వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలు ప్రజలకు అందిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా త్వరలో అమలు చేయనున్న పథకాల వివరాలు కూడా వెల్లడించారు. అల్పాహారం పథకం, కుటుంబ జీవిత బీమా, ఇంటర్మీడియట్ వరకు మధ్యాహ్న భోజన పథకం, వికలాంగ విద్యార్థులకు వాహనాల పంపిణీ, పంటల మార్పిడి విధానం, సేంద్రియ వ్యవసాయం వంటి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి లింగస్వామి,తహశీల్దార్ చంద్రశేఖర్ రావు,మండల విద్యాధికారి గజ్జల కనకరాజు,సిఐ లతీఫ్, పిఆర్ ఏఈ రామ్ కుమార్, ఎస్సై గంగాధర అరుణ్ కుమార్, ఇందుప్రియాల్ మెడికల్ ఆఫీసర్ ఆశ్లేష, ఐసీడీఎస్ సూపర్వైజర్ గిరిజా తో పాటు వివిధ శాఖల అధికారులు,ఆయా గ్రామాల సర్పంచులు తదితరులున్నారు.

# విద్యార్థులు లక్ష్యానికి అనుగుణంగా కోర్సులు ఎంపిక చేసుకోవాలి:



చేవెళ్ల,ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర): విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఉన్నత విద్య అత్యంత ముఖ్యమని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల్ గ్రామంలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులను డిగ్రీలో చేర్పించేందుకు అధ్యాపకులు జి. మహేందర్ గౌడ్, జె. మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులతో ప్రత్యక్షంగా మాట్లాడి కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సుల వివరాలు వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ ఉన్నత విద్య అవసరాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. కాంచనలత మాట్లాడుతూ... కళాశాలలో బి.ఏ., బి.కాం., బి.ఎస్సి. కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆధునిక సౌకర్యాలతో కూడిన ప్రయోగశాలలు, అనుభవజ్ఞులైన బోధనా సిబ్బందితో నాణ్యమైన విద్య అందిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ కళాశాలలో చదివితే తక్కువ వ్యయంతో మెరుగైన విద్యను అభ్యసించే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలకు అనుగుణంగా సరైన కోర్సును ఎంపిక చేసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్‌లో అరైవ్ – అలైవ్ కార్యక్రమం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో తెలంగాణ ప్రభుత్వం ఆదేశించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈరోజు కళాశాల ఎన్. ఎస్. ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన "అరైవ్ – అలైవ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్. ఐ జి. వి సత్యనారాయణ హాజరై విద్యార్థులకు మరియు కళాశాల సిబ్బందికి రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి ప్రాణం ఎంతో విలువైనదని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు, ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీటు బెల్టును తప్పనిసరిగా ధరించాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, సిగ్నల్ జంప్, రాంగ్ ఎంట్రీ, రాష్ డ్రైవింగ్ లకు పాల్పడ వద్దన్నారు. ప్రతి ఒక్కరూ నిర్దేశిత వయస్సు వచ్చిన తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతనే వాహనాలు నడపాలన్నారు. ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ చేయించడం తప్పనిసరి అన్నారు. అనంతరం రోడ్డు భద్రత ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. ఆర్. శ్రీనివాస్, డా. ఇ. సోమ్లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



చౌటకూర్ ఏప్రిల్ 16( విజన్ ఆంధ్ర) :-చౌట్కూర్ మండలంలోని శివంపేట గ్రామానికి చెందిన ఫరూక్ గురువారం ఆకస్మికంగా మృతి చెందడంతో విషయం తెలుసుకున్న అదేవిధంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజి రెడ్డి, శివంపేట్ సర్పంచ్ కొత్తగూడెం సంధ్య రాణి మల్లికార్జున్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కిరణ్ కుమార్ గౌడ్, చౌట్కూర్ గ్రామ అధ్యక్షులు వర్కల రమేష్, మాజీ ఉప సర్పంచ్ రామ గౌడ్, వార్డ్ మెంబెర్, లక్ష్మయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ప్రారంభం

## కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.మీనాక్షి



గద్వాల ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర) గద్వాల పట్టణ కేంద్రంలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్‌ను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. మీనాక్షి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రసాద్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ
డిగ్రీ కోర్సుల ప్రవేశాల కోసం తెలంగాణ ఉన్నత విద్యామండలి దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. దోస్త్ (డిఓఎస్ టి) ద్వారా ఉన్నత విద్యలో ప్రవేశాలు పొందదలచిన విద్యార్థులకు ఈ హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా పూర్తిగా ఉచితంగా రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు.
దోస్త్ కోఆర్డినేటర్ పి. సురేష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులు తమ ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ లింక్ చేసి ఉండాలని, అలాగే 10వ తరగతి మెమోలోని పేరు మరియు ఆధార్ కార్డులోని పేరు మధ్య ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని సూచించారు.
దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్‌కు సంబంధించిన వివరాల కోసం దోస్త్ కోఆర్డినేటర్ పి. సురేష్ బాబు ను 9052250692 నంబర్‌లో సంప్రదించాలన్నారు.
ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులతో నేరల నియంత్రణ కోసం సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ - అరైవ్ అలైవ్ కార్యక్రమం నిక్కచ్చిగా నిర్వహించాలి

నిజామాబాద్ ఏప్రిల్ 16:( విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిజామాబాదు , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై , నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, సమగ్ర సమీక్ష సమావేశం చేపట్టారు. ఈ సమావేశంలో అన్ని డివిజన్ల ఏ.సీ.పీలు , సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిక్కచ్చిగా నిర్వహించాలని, ఆదేశించడం జరిగింది. ప్రత్యేకంగా ఎక్కువకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కేసుల పురోగతిని తరచూ సమీక్షిస్తూ, బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు. నిజామాబాదులో పెరుగుతున్న వైట్ కాలర్ నేరాలపై ప్రధానంగా సైబర్ మోసాలు, బ్యాంకింగ్ ఫ్రాడ్‌లు, ఆర్థిక నేరాలు, నకిలీ పత్రాల తయారీ వంటి అంశాలపై చర్చించి, కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, నేరాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ప్రత్యేక బృందాల ఏర్పాటు చేయాలని , సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని , ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. బాధితులకు త్వరిత న్యాయం అందేలా, చూడాలని సూచించారు.
రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం , రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే మరియు స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని , ఓవర్ స్పీడ్ , ట్రిబుల్ డ్రైవింగ్ , మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్ ) జి. బస్వా రెడ్డి, నిజామాబాద్ ఇంచార్జి ఏ.సి.పి శ్రీ రాజా వెంకట్ రెడ్డి , బోధన్ ఏ.సి.పి శ్రీనివాస్, ఆర్మూర్ ఏ.సి.పి వెంకటేశ్వర రెడ్డి , సి.టి.సి, ఏ.సి.పి రాజశేఖర్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం ,సిసిఆర్బి సి.ఐ అంజయ్య, సి.ఐలు , ఎస్సైలు ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# పనుల్లో వేగం పెంచాలి

## - యూజీడీ కనెక్షన్ పనులను పర్యవేక్షించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా...

నిజామాబాద్ ఏప్రిల్16 :( విజన్ ఆంధ్ర) అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ఇంటి నుంచి ఇచ్చే కనెక్షన్ల పనుల్లో వేగం పెంచాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని 24వ డివిజన్ గాయత్రి నగర్ లో గురువారం యు జి డి అనుసంధాన పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన చోట మున్సిపల్ పబ్లిక్ హెల్త్ శాఖ ఆధ్వర్యంలో కనెక్షన్ లు ఇస్తున్నారన్నారు. నగరవాసులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అయితే పనులు నాణ్యతతో చేపట్టాలని, ఇంటి యజమానులకు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సరైన పద్ధతిలో పనులు పూర్తి చేయాలన్నారు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. పనులు చేసే బృందాలని పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు ఇపకాయల సుమిత్రా కిషోర్, మఠం పవన్, చింతకాయల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## జిజిహెచ్ సూపరింటెండెంట్‌ని కలిసిన యూనియన్ నాయకులు



నిజామాబాద్ ఏప్రిల్16:( విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ నగరంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్‌గా నియమితులైన , ఫోరెన్సిక్ ప్రొఫెసర్ డాక్టర్ నాగమోహన్ నీ గురువారం తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు ఘన్ పూర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, డాక్టర్ నాగమోహన్ నాయకత్వంలో ఆసుపత్రి సేవలు పేద ప్రజలకు ఉపయోగపడేలా మరింత మెరుగుపడతాయని, ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించడంలో డాక్టర్ నాగమోహన్ సార్ కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్, ఉపాధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, రవిగౌడ్, కార్యనిర్వాహక కార్య దర్శులు సురేష్ రెడ్డి , స్వామి , కార్యవర్గ సభ్యులు రమేష్, విద్యా ప్రవీణ, సుధాకర్ , రమేష్, మోహన్ రావు, సభ్యులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## చౌటకూర్ మండలం వాహనదారులకు హెచ్చరిక: పత్రాలు, హెల్మెట్ తప్పకుండా! - ఎస్ఐ విశ్వజన్,

చౌటకూర్ ఏప్రిల్ 16( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండల కేంద్రంలో ఆర్సి బుక్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రమాదాల సమయంలో ప్రాణాలు కాపాడుకోవడానికి ఇది కీలకమని తెలిపారు. వాహనాలకు ఇన్సూరెన్స్ తప్పనిసరి. ప్రమాదంలో గాయపడినవారు లేదా మరణించినవారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందుతుంది. ఇతరులకు నష్టం కలిగించినా ఇన్సూరెన్స్ ద్వారా పరిహారం చెల్లించవచ్చు. ప్రతి వాహనదారుడు ఇన్సూరెన్స్ తీసుకుని సమయానికి రీన్యూవల్ చేయాలని, ట్రాఫిక్ నియమాలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని అధికారులు పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

### - ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సభ
### - మండల స్పెషల్ ఆఫీసర్ వసంతకుమారి

చౌటకూర్ ఏప్రిల్ 16( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల స్థాయి మండల సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వసంతకుమారి ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు మండల సభ నిర్వహించామని, అర్హులందరికీ పథకాలు వర్తింపు చేస్తామని తెలిపారు. ప్రధాన పథకాలు అల్పాహార పథకం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం మధ్యాహ్న భోజన పథకం ఇంటర్ వరకు విస్తరణ దివ్యాంగ విద్యార్థులకు మోటర్ వాహనాల పథకం పంటల వైవిధ్యీకరణ సహజ సేంద్రియ వ్యవసాయం పథకం తమ గ్రామ పంచాయతీలను ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల సభ ఎంపీఓ పి.సువర్ణ, తహసిల్దార్ కిష్టయ్య, ఏవో ప్రవీణ, ఏఈ ఆర్డబ్ల్యూఎస్ నాగసాయి , విద్యుత్ ఏఈ సాయి, రాఘవ వెటర్నరీ, ఆయుష్ హాస్పిటల్ డాక్టర్లు విశాల్ సబిత, ఎస్ఐ విశ్వజన్, ఐసిడిఎస్ సూపర్వైజర్,అమృత వాణి మోహన్ రెడ్డి, ఐకిపిసిసి చంద్రశేఖర్, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఫైర్ సర్వీస్ వీక్ సందర్భంగా అవగాహన కార్యక్రమం



### -డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో అగ్ని ప్రమాదాలపై చైతన్యం

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 16 ఏప్రిల్ 2026: ఫైర్ సర్వీస్ వీక్ (ఏప్రిల్ 14 నుంచి 20 వరకు) సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో అగ్నిమాపక శాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు.. ఇంటి వద్ద గ్యాస్ సిలిండర్లు, విద్యుత్ పరికరాల వినియోగంలో జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని సిబ్బంది సూచించారు. అలాగే అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె. చంద్రశేఖర్, లీడింగ్ ఫైర్‌మ్యాన్ టి. శ్రీనివాస్, ఫైర్ ఫైటర్లు సంతోష్ కుమార్, బి. గణేష్, ఎం. చంద్రశేఖర్, డి. రాహుల్, హోం గార్డ్ ఎం. శ్రీనివాస్, జి. రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 6వ వార్డులో కరెంట్ కట్‌పై ఆగ్రహం

### - సింగరేణి అధికారుల తీరుపై మండిపడ్డ కౌన్సిలర్



బెల్లంపల్లి ఏప్రిల్ 16 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని 6వ వార్డులో సింగరేణి విద్యుత్ స్తంభాలు ప్రమాదకర స్థితిలో ఉన్నాయని గుర్తించిన వార్డ్ కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి, పాత స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని అధికారులకు వినతిపత్రం సమర్పించారు. అయితే, సమస్యను పరిష్కరించాల్సిన స్థానంలో సింగరేణి అధికారి పిల్లి శ్రీనివాస్ స్పందన వివాదాస్పదంగా మారింది. కొత్త స్తంభాలు ఏర్పాటు చేయకుండా విద్యుత్ సరఫరానే నిలిపివేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

స్థానికులు ప్రశ్నించగా "స్తంభాలు లేవు కాబట్టి కరెంట్ కట్ చేశాం" అంటూ అధికారులు వెళ్లిపోయారని తెలిపారు. గత రెండు రోజులుగా కౌన్సిలర్ పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా "రేపు మాపు" అంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.

కరెంట్ లేక నీటి సరఫరా నిలిచిపోవడంతో చిన్నా, పెద్ద, వృద్ధులు ఎండ తీవ్రతలో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని కౌన్సిలర్ ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యపై మాట్లాడేందుకు మహిళలతో కలిసి వెళ్లినప్పుడు అధికారి అనుచితంగా ప్రవర్తించి, "లోపలికి రావద్దు" అంటూ తలుపులు మూసేసి అవమానకరంగా మాట్లాడినట్లు ఆరోపించారు.

ఇతర సింగరేణి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా సాధారణంగా కొనసాగుతుండగా, కేవలం 6వ వార్డులో మాత్రమే కరెంట్ నిలిపివేయడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఘటనపై వెంటనే స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంతో పాటు కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో రోడ్డు పై ధర్నా చేపడతామని కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి హెచ్చరించారు.

# నోయిడా కార్మికుల పోరాటం న్యాయం.. అణచివేత అప్రజాస్వామికం!

### - బాచుపల్లిలో ప్రగతి నగర్ అడ్డా కార్మికుల నిరసన
### - సీఐటీయూ బాచుపల్లి మండల కన్వీనర్ రాథోడ్ సంతోష్ డిమాండ్

బాచుపల్లి, ఏప్రిల్ 16 (బీజం ఆంధ్ర ప్రతినిధి): నోయిడా, గ్రేటర్ నోయిడా, గురుగ్రామ్ (చీజ=) ప్రాంతాల్లో తమ హక్కుల కోసం పోరాడుతున్న కార్మికులకు సీఐటీయూ బాచుపల్లి మండల కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. గురువారం ప్రగతి నగర్ అడ్డా వద్ద కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ బాచుపల్లి మండల కన్వీనర్ రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ, కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సింది పోయి, వారిపై ఉక్కుపాదం మోపడం దుర్మార్గమని మండిపడ్డారు.

శ్రామికుల శ్రమ దోపిడీ పరాకాష్ట..

నోయిడా పరిసర ప్రాంతాల్లోని పరిశ్రమల్లో కార్మికులు రోజుకు 10 నుండి 13 గంటల పాటు వెట్టిచాకిరి చేస్తున్నారని, అయినా వారికి నెలకు కేవలం రూ. 10 వేల నుండి రూ. 12 వేల లోపే వేతనాలు చెల్లిస్తున్నారని సంతోష్ ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ ఓటీ (రాజవతీ-అఎవ) ఇవ్వకపోగా, ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్ వంటి కనీస సౌకర్యాలు కల్పించడంలో యాజమాన్యాలు విఫలమయ్యాయని విమర్శించారు. రూ. 26 వేల కనీస వేతనం, 8 గంటల పనిదినం, కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్ధీకరణ కోరుతూ 50 వేల మంది కార్మికులు శాంతియుతంగా పోరాడుతుంటే, బీజేపీ ప్రభుత్వాలు వారిపై క్రూరంగా వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు.

అరెస్టులు.. నిర్బంధాలతో అణచివేత!

కార్మికులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు, కార్పొరేట్ శక్తుల కొమ్ముకాస్తూ పోలీసు యంత్రాంగంతో ఉద్యమాన్ని అణచివేస్తున్నాయని సీఐటీయూ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే 400 మందికి పైగా కార్మికులను అక్రమంగా అరెస్టు చేశారని, మహిళా కార్మికులపై భౌతిక దాడులకు పాల్పడటం సిగ్గుచేటని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల పాలిట శాపంగా మారాయని, వీటివల్ల కార్మిక చట్టాలు నిర్వీర్యమై యజమానులకు దోచిపెట్టే పరిస్థితి ఏర్పడిందని వారు హెచ్చరించారు.

కార్మిక ఐక్యత వర్ధిల్లాలి..

అణచివేత పెరిగే కొద్దీ పోరాటం మరింత ఉధృతమవుతుందని, నోయిడా కార్మికుల పోరాటంలో తాము భాగస్వాములం అవుతామని నేతలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శంకర్, రాజు, శ్రీనివాస్, గోపాల్, సురేష్, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# సంక్షేమ పథకాల అమలుకు ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలి

### - మండల ప్రత్యేక అధికారి వసంతకుమారి

ప్రచౌటకూర్ ఏప్రిల్ 16( విజన్ ఆంధ్ర) :- భుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యేలా ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి వసంతకుమారి సూచించారు. 99 రోజులు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం ఎంపీడీవో కె.శంకర్ అధ్యక్షతన చౌటకూరు రైతు వేదికలో సర్పంచులు, ఉప సర్పంచులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికను తయారు చేసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. పథకాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అర్హులందరికీ అన్ని పథకాలు వర్తింప చేస్తామని పేర్కొన్నారు. త్వరలో అల్పాహారం, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్ వరకు విస్తరణ, దివ్యాంగం విద్యార్థులకు మోటర్ వాహనాలు పంపిణీ, పంటల వైవిధ్యీకరణ, సహజ సేంద్రియ వ్యవసాయం పథకాల గురించి వివరించారు. తమ పంచాయతీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్ది, మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. వివిధ మండల స్థాయి అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నామాల కిష్టయ్య, ఎస్ఐ నల్లా విశ్వజన్, ఎంపీఓ సువర్ణ, ఏవో ప్రవీణ, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ నాగసాయి, ట్రాన్స్ కో ఏఈ సాయి రాఘవ, వెటర్నరీ, ఆయుష్ హాస్పిటల్ డాక్టర్లు, విశాల్, సబిత, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు అమృతవాణి,మోహన్ రెడ్డి, ఐకేపీ సీసీ చంద్రశేఖర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాల సందర్భంగా అధికారుల సమీక్ష సమావేశం

బ్రహ్మంగారిమఠం,ఏప్రిల్ 16: (విజన్ ఆంధ్ర) బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయ సభ భవనంలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు స్వాములవారి గురుపూజ ఆరాధన మహోత్సవాల ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో బద్వేలు రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ సమీక్షసమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు బ్రహ్మంగారి మఠం మండల తాసిల్దార్ కార్తీక్ తెలిపారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన మహోత్సవాల్లో భక్తుల సౌకర్యాల ఏర్పాట్లపై తగు జాగ్రత్తల గురించి ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బద్వేలు రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ పాల్గొన్నారు అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

# సింగూర్ చౌరస్తాలో వాహనాల అక్రమ పార్కింగ్



- నిబంధనల ఉల్లంఘున ప్రమాదాలు - మరణాలు
- సింగూర్ చౌరస్తా వద్ద సర్వీస్ రోడ్లపై వాహనాల నిలిపిడి
- ప్రజలు ఇబ్బంది పడుతున్నారు

చౌటకూర్ ఏప్రిల్ 16( విజన్ ఆంధ్ర) : చౌటకూర్ మండలం పరిధిలోని సింగూర్ చౌరస్తా వద్ద సర్వీస్ రోడ్లపై వాహనాలు ఎక్కువగా నిలవడంతో సింగూర్‌కు చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లే వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో నిలిపి ఉంచిన వాహనాలను వేగంగా వచ్చే వాహనాలు ఢీకొంటున్నాయి వివిధ గ్రామాల ప్రజలు ఈ సమస్యపై ఆరా తీస్తున్నారు, ఈ సమస్య నేషనల్ హైవే అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. ప్రతిరోజు నేషనల్ హైవేకు పక్కనే ఉన్న చాట్ చేస్తా హోటల్ ఉండగా సర్వీస్ రోడ్లపై పెద్ద పెద్ద ట్రక్కులు లారీలు కూడా సైడ్‌లో ఆపుతున్నారు. హోటల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన స్థలం సరిపోక వచ్చిన వాహనదారులు రోడ్లపైనే పార్కింగ్ చేస్తుండటంతో, ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవటంతో ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే రోజురోజుకు ప్రమాదాలకు ఎక్కువ అవకాశం ఉందని ఈ సమస్యను ఆపాలని హెచ్చరించగా (ఛాయస్కా) యాజమాన్యం హోటల్ ముందర పార్కింగ్ చేయకుండా, 100 మీటర్ల దూరంలో పార్క్ చేసి హోటల్‌కు రావాలని వివిధ గ్రామాల నుంచి వస్తున్న ప్రజలు కోరుతున్నారు. నేషనల్ హైవే అధికారులు దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత..



కుకునూరుపల్లి, ఏప్రిల్ 16, విజన్ ఆంధ్ర : కుకునూరుపల్లి మండల పరిధిలోని మాత్ పల్లి గ్రామానికి చెందిన బోనాల లక్ష్మి కి గురువారం పదిహేడువేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సహకారంతో చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రెటరీ బోనాల రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ గౌరారం క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న జాదవ్ కుటుంబానికి మోహనరావు పాటిల్ ప్రజా ట్రస్ట్ ఆర్థిక సహాయం



బాన్సువాడ ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర). ఇంట్లోకి డ్రైనేజీ నీరు పట్టించుకోని గ్రామ సర్పంచ్ సోమవారం జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి లో ఫిర్యాదు చేసిన హాజీపూర్ గ్రామస్తులు. బాన్సువాడ నియోజకవర్గం లోని నసురుల్లాబాద్ మండల పరిధి లోని హాజీపూర్ గ్రామం లో ప్రధాన రోడ్డు పై డ్రైనేజీ నీరు ప్రవహించి పలువురి గ్రామస్తుల ఇండ్లలోకి చేరుతున్న స్థానిక సర్పంచ్ పట్టించుకోవడం లేద ని వారు ఆవేదన చెందారు. హాజీపూర్ గ్రామం లోని కట్టకింది తండా లో రోడ్డు మీద పేరు కు పోయిన డ్రైనేజీ నీరు తో గ్రామస్తులు విష జ్వరాల తో బాధపడుతున్న గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని దీని తో చిన్న పిల్లలు, వృద్ధులు ఆ రహదారి వెంబడ నడవాలంటే ఇబ్బందులకు గురవుతున్నట్లు వారు పేర్కొన్నారు. వెళ్లే మార్గం లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. అంతే కాకుండా రోడ్డు మీద ఎండ పెట్టిన వడ్లు కూడా కలిసి పోయే అవకాశం ఉంది కాబట్టి అధికారులు స్పందించి ఈ డ్రైనేజీ నీరు తొలగించాలని గ్రామస్తులు కలెక్టర్ వినతి పత్రం లో కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమం లో కలెక్టర్ ఫిర్యాదు లో హాజీపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుని కూతురు వివాహం కోసం రూ. 155314 ఆర్థిక సహాయం చేసిన అయిజ స్నేహ బంధు కమిటీ సభ్యులు

అలంపూర్ ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర) అయిజ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987 – 88 పదవ తరగతి చదివినటువంటి విద్యార్థిని, విద్యార్థులు ఆనాటి చిన్ననాటి స్నేహితులైనటువంటి కీర్తిశేషులు కంసలి లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్లి మిత్రులు అందరూ కలిసి వారి కుమార్తె వీనిలా వివాహం కొరకు ఆర్థిక సాయం అందించడం జరిగింది. అందులో భాగంగా గురువారం స్నేహబంధం కమిటీ సభ్యులు వారి కుటుంబాన్ని కలిసి 1,55314/– రూపాయలు నగదు అందించడం జరిగింది . దీంతో కుటుంబ సభ్యులు తండ్రి స్నేహితులు ఒకేసారి ఇంటికి రావడంతో సంతోషం వ్యక్తం చేసి వారి కళ్ళల్లో ఆనందం కనిపించింది.

# ఆదివాసీల హక్కుల కోసం ఐటిడిఏ భద్రాచలం వద్ద వినతి పత్రం



టేకులపల్లి, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర): దేశవ్యాప్తంగా జనగణన ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆదివాసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఐటిడిఏ కార్యాలయం, భద్రాచలం పీఓ కి వినతి పత్రం సమర్పించారు. తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ సూచన మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జనగణనలో ఆదివాసీలకు ప్రత్యేక గుర్తింపు లేకపోవడం వల్ల వారి అసలు ఆచారాలు, సంస్కృతి ప్రతిబింబించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ప్రత్యేక రిలీజియన్ కాలమ్ ఏర్పాటు చేయాలని ప్రధానంగా కోరారు. ఆదివాసీలకు జనగణనలో ప్రత్యేక రిలీజియన్ కాలమ్ ఏర్పాటు చేయాలి. కోయ భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలి. ఏజెన్సీ ప్రాంతాల్లో యాప్ విధానం కాకుండా సాధారణ పద్ధతిలో యూరియా బస్తాలు అందించాలి. పోడు భూములు సాగు చేస్తున్న ప్రతి ఆదివాసికి హక్కు పత్రాలు ఇవ్వాలి; గతంలో సర్వే చేసినా ఇవ్వని భూములకు, అలాగే కొత్త సర్వే నిర్వహించి హక్కులు మంజూరు చేయాలి. సాదాబైనామా జీఓ నెం. 76 వల్ల ఏజెన్సీ చట్టాలకు విఘాతం కలుగుతున్నందున 5వ షెడ్యూల్ ప్రాంతాలకు మినహాయింపు ఇవ్వాలి. కొత్త నియోజకవర్గాల ఏర్పాటులో ఏజెన్సీ ప్రాంతాల్లో 80,000 నుంచి 1,00,000 ఓటర్లతో ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య అధికారులను నియమించాలి. గిరిజన వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఐటిడిఏ పీఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూనెం బాలకృష్ణ రాష్ట్ర కార్యదర్శి, వర్స శ్రీను ప్రచార కార్యదర్శి, తంగెల్లా భద్రయ్య రాష్ట్ర ప్రచార కార్యదర్శి, దుగ్గారపు వీరభద్రం భద్రాద్రి జిల్లా అధ్యక్షులు, సుతారి వెంకన్న జిల్లా ప్రచార కార్యదర్శి, వట్టం నాగేంద్ర, గోగ్గల అశోక్, పర్సకా హనుమంతు, టేకులపల్లి మండల నాయకులు, తెల్లం శ్రీను అశ్వాపురం మండల అధ్యక్షులు, వర్ష విజయ్, బండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం

టేకులపల్లి, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర): టేకులపల్లి మండలం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీమతి విద్యా చందన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 99 రోజులలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి, గ్రామ స్థాయిలో అమలు చేసిన పథకాలపై సమగ్రంగా వివరించారు. ప్రజలకు అందుతున్న సేవలను మరింత మెరుగుపర్చేందుకు అధికారులు కట్టుబడి పనిచేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీ కొండపల్లి శ్రీరామ్, ఎంపీడీవో కుమారి బైరు మల్లేశ్వరి, తహసీల్దార్ శ్రీ వీరభద్రం, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీ మంగీలాల్, ఎంపీవో జే.ఎల్. గాంధీ, ఏవో ఎస్ఎంటి అన్నపూర్ణ, సిడిపిఓ ఎస్ఎంటి తార, ఏఈలు గణేష్, దేవ్‌సింగ్, లావణ్య, ఏపీవో కాళంగి శ్రీనివాస్, ఏపిఎం కరుణాకర్ తదితర మండల అధికారులు పాల్గొన్నారు.

అలాగే అన్ని గ్రామ పంచాయతీల గౌరవ సర్పంచులు, కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోని పులికల్ గ్రామానికి చెందిన రాంపోగు ఎఫోన్ కి సీఎంఆర్ఎఫ్ ద్వారా 15,000/– రూపాయల చెక్కును అలంపూర్ శాసనసభ్యులు విజయుడు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# అర్హులకే సంక్షేమ ఫలాలు

## 99 రోజుల ప్రగతి ప్రణాళిక పై సమావేశం...



కారేపల్లి,ఏప్రిల్ 16(విజన్ ఆంధ్ర) ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై మండల స్థాయిలో కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్లో గురువారం సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి కే.చందన కుమార్ ముఖ్యఅతిథిగా హాజరవగా,ఎంపీడీవో శ్రీనివాస్ రావు ప్రభుత్వ పథకాల అమలుపై ఈ సమావేశంలో సమీక్షించారు.గ్రామస్థాయిలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుక వస్తే తద్వారా సమస్య పరిష్కారమయ్యే వీలుందన్నారు.ఆయా శాఖల అధికారులు తమ పరిధిలోని సంక్షేమ పథకాల అమలుపై క్షుణ్ణంగా వివరించారు.కారేపల్లి సర్పంచ్ మేదరి ప్రతాప్ మండల కేంద్రంలోని ప్రధాన సమస్యలను వివరిస్తూ...గ్రామాల్లో పూరి గుడిసెల కంటే అద్దె ఇళ్లలో నివసించే వారి సంఖ్య అధికంగా ఉందని వెల్లడించారు.సర్వే సమయంలో కొందరు తప్పుడు వివరాలతో లబ్ధి పొందే ప్రయత్నాలు చేస్తున్న ఘటనలను ప్రస్తావిస్తూ,మళ్లీ సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు.కారేపల్లిలోని 8 మంది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టలేదని, వాటి స్థానంలో అర్హులను గుర్తించి,ఇండ్ల నిర్మాణం చేపట్టే విధంగా చూడాలని తెలిపారు.వెల్లడించిన ప్రతి సమస్యను నమోదు చేసిన ఎంపీడీవో,వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వరరావు,ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్,సూపరింటెండెంట్ రమేష్, వ్యవసాయాధికారి బట్టు అశోక్ కుమార్,హౌసింగ్ ఏఈ నాగేంద్రబాబు,విద్యాశాఖ అధికారి జయరాజు,వైద్యాధికారి సురేష్,ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు,ఐసీడీఎస్ సీడీపిఓ దయామణి,దిశా కమిటీ సభ్యురాలు ధరావత్ హేమలత బాలాజీ,ఇతర ప్రభుత్వ శాఖ అధికారులు,సర్పంచులు,ఉప సర్పంచులు పాల్గొన్నారు

## బాన్సువాడ లో డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం.

### అవగాహన రహదారి భద్రత అవగాహన - రవాణా శాఖ, కామారెడ్డి

బాన్సువాడ ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ పట్టణం లో గురువారం ఆటో డ్రైవర్ల కు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాన్సువాడలో రవాణా శాఖ ఆధ్వర్యం లో (సురక్షితంగా చేరుకోండి) ఇతివృత్తంతో డ్రైవర్లు సాధారణ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి విజయభాస్కర్, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విద్య, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రోహిత్, సహాయక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మధుకర్, కృష్ణ తేజ పాల్గొన్నారు. అనంతరం డి సి హెచ్ ఎస్ విజయభాస్కర్ మాట్లాడుతూ. వయసు తో వచ్చే కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డి ఐ ఓ రోహిత్ ప్రధమ చికిత్స సిపిఆర్ విధానా లపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో సకాలం లో సహాయం అందించడం ప్రాణాల ను కాపాడగలదని తెలిపారు. జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ మాట్లాడుతూ. డ్రైవర్ల ఆరోగ్యం రహదారి భద్రత లో కీలక పాత్ర పోషిస్తుందని, ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రవాణా శాఖ వైద్య శాఖ సిబ్బంది పాల్గొనగా, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు ప్రజలు హాజరై వైద్య సేవలను విని యోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు అనిల్ కుమార్, రుక్కు, తదితరు పాల్గొన్నారు.



# సంగారెడ్డి--నాందేడ్--అకోలా జాతీయ రహదారిపై ప్రమాద ఘంటికలు

చౌటకూర్ ఏప్రిల్ 16( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండలంలో పరిధిలోని సింగర్ చౌరస్తా వద్ద సంగారెడ్డి--నాందేడ్--అకోలా జాతీయ రహదారి (చీఎ-161) పై తాడ్దాన్ పల్లి టోల్ గేట్ వద్ద ఉన్న చాయ్ చస్కా హోటల్ ముందు రహదారి భద్రతకు ముప్పు ఏర్పడింది. సర్వీస్ రోడ్డుపై భారీ ట్రక్కులు అడ్డగోలుగా పార్కింగ్ చేయడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హోటల్‌కు వచ్చే ట్రక్ డ్రైవర్లు తమ వాహనాలను సర్వీస్ రోడ్డుపైనే నిలిపివేసి, హోటల్‌లోకి వెళ్లడం సాధారణంగా మారింది. దీని వల్ల సర్వీస్ రోడ్డులో ఒక భాగం పూర్తిగా మూసుకుపోయి, ఇతర వాహనాలకు మార్గం లేకుండా పోతోంది. ఫలితంగా చిన్న వాహనాలు, బైకులు హైవే ప్రధాన మార్గంలోకి వెళ్లాల్సి రావడం వల్ల ప్రమాదాల అవకాశాలు పెరుగుతున్నాయి. ప్రత్యక్షంగా గమనించిన దృశ్యాల ప్రకారం, ఒకేసారి అనేక ట్రక్కులు వరుసగా నిలిపివేయబడుతున్నాయి. దీంతో రహదారిపై ట్రాఫిక్ క్రమం తప్పిపోవడం, వాహనదారులకు స్పష్టత లేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా వేగంగా ప్రయాణించే వాహనాలు ఈ ట్రక్కులను ముందుగానే గుర్తించలేకపోతే, ఢీకొనే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్యపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "రోజూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియని భయం ఉంది" అని వారు చెబుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే



స్పందించి సర్వీస్ రోడ్డుపై పార్కింగ్‌ను నియంత్రించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు, హైవే అధికారులు కఠిన చర్యలు తీసుకుని, సర్వీస్ రోడ్డును ఖాళీ చేయించడంతో పాటు, హోటల్ వద్ద ప్రత్యేక పార్కింగ్ సదుపాయం కల్పించాల్సిన అవసరం ఉంది. లేకపోతే ఈ ప్రాంతంలో పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశాన్ని ఖండించలేమని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# పిండిపోలు రామయ్య సేవా సంస్థ ఆధ్వర్యంలో బొమ్మనపల్లిలో చలివేంద్రం ప్రారంభం

టేకులపల్లి విజన్ ఆంధ్ర ఏప్రిల్ 16: స్వాతంత్ర సమరయోధుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు అయిన పిండిపోలు రామయ్య స్మారకార్థంగా ఏర్పాటు చేసిన సేవా సంస్థ ఆధ్వర్యంలో బొమ్మనపల్లిలో చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజినీర్ మరియు జిల్లా అధికారి గౌరవ జి. మహేందర్ ప్రారంభించారు.పిండిపోలు రామయ్య సేవా సంస్థను ఆయన కుమారుడు, బొమ్మనపల్లి ఏఈ శ్రీ పిండిపోలు బుజ్జి కన్నయ్య గత 25 సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈసారి బొమ్మనపల్లిలో మూడవసారి చలివేంద్రం ఏర్పాటు చేయడం విశేషం.ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ, నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు తోచిన సహాయం చేస్తూ సమాజానికి ఉపయోగపడాలని పిలుపునిచ్చారు. వేసవికాలంలో బొమ్మనపల్లి సెంటర్‌లో అధిక రద్దీ ఉండే కారణంగా, ప్రజల దాహాన్ని తీరుస్తూ సేవలందిస్తున్న సంస్థను అభినందించారు. మానవ సేవే మాధవ సేవ అనే సందేశాన్ని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జి. రంగస్వామి డీఈ/ఆపరేషన్స్, కొత్తగూడెం, ఎ. రఘురామయ్య ఏడీఈ/ఆపరేషన్స్, లక్ష్మీదేవిపల్లి), మధు



ఏడీఈ/కన్స్ట్రక్షన్స్, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ జలీల్, బొమ్మనపల్లి విద్యుత్ సిబ్బంది అంగోత్ వెంకట్రాం ఎస్ఎల్ఐ, ఎండి నాగుల్ మీరా ఎల్ఐ, బి. దేవ్‌సింగ్ ఎల్ఎమ్, ఏఎల్ఎంలు ఎస్కే యాకుబ్ పాషా, ఎస్కే వసీం పాషా, డి. చరణ్, బెంజ్ మాన్, ప్రవర్ధన్ కుమార్, బి. లచ్చు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

### తెలంగాణ గళం పార్లమెంట్‌లో గట్టిగా వినిపించాలి: మాజీ ఎమ్మెల్యే ఆకాంక్ష

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర); తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు వేం నరేందర్ రెడ్డి గురువారం దేశ రాజధాని ఢిల్లీలో రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంట్ ఆవరణలో జరిగిన ఈ ఘనమైన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేకంగా పాల్గొని నరేందర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

ఘనంగా అభినందనల వెల్లువ:

ప్రమాణ స్వీకారం అనంతరం కూన శ్రీశైలం గౌడ్, వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నరేందర్ రెడ్డి రాజ్యసభకు ఎన్నిక కావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని కొనియాడారు.

తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలి:

"రాజ్యసభ వేదికగా తెలంగాణ సమస్యలపై, రాష్ట్ర హక్కుల సాధన కోసం వేం నరేందర్ రెడ్డి గళం వినిపిస్తారని నమ్ముతున్నాను అన్నారు.



రాబోయే రోజుల్లో రాష్ట్ర అభివృద్ధిలో వారి భాగస్వామ్యం మరింత కీలకం కావాలి," అని ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం గౌడ్ తో పాటు పలువురు కీలక నేతలు పాల్గొన్నారు. వారిలో:

విజయరమణారావు పెద్దపల్లి ఎమ్మెల్యే, సుధీర్ రెడ్డి మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే, బొమ్మ శ్రీరాం హుస్నాబాద్ కాంగ్రెస్ నాయకులు, ఇతర ముఖ్య నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన రాజ్యసభ సభ్యునికి శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్డు భద్రత.. జీవన భద్రత: 'అరైవ్ అలైవ్'తో అవగాహన

## సీతారామయ్య నర్సింగ్ కళాశాలలో ట్రాఫిక్ పోలీసుల చైతన్య కార్యక్రమం

### విద్యార్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించిన ఏసీపీ కె. వెంకట్ రెడ్డి

సూరారం, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర): ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా జీడిమెట్ల ట్రాఫిక్ డివిజన్ ఆధ్వర్యంలో గురువారం సూరారంలోని సీతారామయ్య నర్సింగ్ కళాశాలలో"అరైవ్ అలైవ్" (సురక్షితంగా చేరుకుందాం) పేరిట భారీ ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించడంతో పాటు, భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఉంటామని వారితో ప్రతిజ్ఞ చేయించారు.

నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలకు రక్షణ

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జీడిమెట్ల ట్రాఫిక్ ఏసీపీ కె. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, చిన్నపాటి అజాగ్రత్తలు పెద్ద ప్రాణనష్టానికి దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం హెల్మెట్ ధరించడమే కాకుండా, దాని స్ట్రాప్‌ను సరిగ్గా పెట్టుకోకపోవడం వల్ల



ప్రమాద సమయంలో హెల్మెట్ ఎగిరిపోయి తలకు తీవ్ర గాయాలవుతున్న విషయాన్ని ఆయన వీడియోల ద్వారా వివరించారు.

అవగాహన కల్పించిన ముఖ్యాంశాలు:

సెల్‌ఫోన్ డ్రైవింగ్: వాహనం నడుపుతూ ఫోన్ మాట్లాడటం మృత్యువును ఆహ్వానించడమే.

రాంగ్ సైడ్ డ్రైవింగ్: కొద్ది దూరం కోసం రాంగ్ సైడ్‌లో వెళ్లడం వల్ల ఎదురుగా వచ్చే వాహనదారుల ప్రాణాలను సైతం ప్రమాదంలో పడేస్తున్నారని హెచ్చరించారు.

మైనర్ డ్రైవింగ్: అర్హత లేని పిల్లలకు వాహనాలు ఇచ్చి తల్లిదండ్రులు వారి భవిష్యత్తును చిదిమేయవద్దని కోరారు. సీట్ బెల్ట్ ప్రాధాన్యత: కారు ప్రయాణంలో సీట్ బెల్ట్ ప్రాణ రక్షక కవచంలా పనిచేస్తుందని ఉదాహరణలతో వివరించారు.

వీడియో ప్రదర్శనతో కళ్ళకు కట్టినట్లు..

రోడ్డు ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయి, నిబంధనలు ఉల్లంఘించడం వల్ల కలిగే పర్యవసానాలను కళ్ళకు కట్టినట్లుగా వీడియోల ద్వారా ప్రదర్శించారు. ఈ దృశ్యాలు విద్యార్థులను ఆలోచింపజేశాయి. అనంతరం విద్యార్థులందరితో కలిసి రోడ్డు భద్రతా నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగిరెడ్డి, సూరారం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధీర్ కృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. దక్షయాని, పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "గమ్యాన్ని చేరుకోవడం ముఖ్యం కాదు.. సురక్షితంగా చేరుకోవడమే ముఖ్యం" అనే నినాదంతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా

# పేదలు తినే రేషన్ బియ్యంలో అధికారుల నిర్లక్ష్యంతో 30% నూకలే

### బిజెపి కిసాన్ సంఘ్ డివిజన్ ఇన్చార్జి కవ్వ వేణుగోపాల్ రెడ్డి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 16 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో పౌరసరఫరాల అధికారుల యొక్క నిర్లక్ష్యంతో పేదలకు తినే అటువంటి బియ్యం నూకల లేక బియ్యమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ మరియు పౌరసరఫరాల అధికారులు తెలియజేయాలని కిసాన్ సంఘ్ డివిజన్ ఇన్చార్జి కవ్వ వేణుగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. పేదవారు అంటే అంత అలుసా అని అధికారులను ప్రశ్నించారు. రెవెన్యూ మరియు పౌరసరఫరాల అధికారుల కుమ్ముక్కుతో ఇష్టానుసారంగా నూకల్నే బాయిల్ చేసి రైస్ మిల్లర్లు పంపిస్తున్నారన్నారు. తనిఖీలు లేవు కేవలం అవినీతికి అధికారులు వత్తాసు పలకడం తప్పితే, కేంద్ర ప్రభుత్వం జీవో ప్రకారం 10% వరకే నూకలు ఉండవలసినటువంటి రేషన్ బియ్యం పౌరసరఫరాల మరియు రెవెన్యూ అధికారుల యొక్క అవినీతికి మిల్లర్ల యొక్క కుమ్ముక్కు ద్వారా దాదాపు 30 నుండి 40% నూకలే రావడం జరుగుతుందన్నారు. స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ పేదలకు ఇచ్చే బియ్యంలో అవినీతి చేస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి సీనియర్ నాయకులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి కోరారు. పౌరసరఫరాల అధికారులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలి అలాగే రేషన్ బియ్యం యందు అధిక నూకల్ కలుపుతూ పేదవారి యొక్క తినే బియ్యాన్ని అవినీతి చేస్తున్న మిల్లర్లు మరియు రైస్ మిల్లుపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే రేషన్ షాపుల ముందే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.

# అక్రమంగా ఫామ్ హౌస్ నిర్మాణాలు



### పట్టించుకోని అధికారులు

### - గ్రామపంచాయతీ ఆదాయానికి గండి

చేవెళ్ల,ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర) : అనుమతులు లేకుండా సాగుతున్న నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని స్థానికులు కోరుతున్నారు. చేవెళ్ల మండలంలోని ఆలూర్ గ్రామంలో ఇటీవలి కాలంలో ఫామ్ హౌస్ పేరుతో జరుగుతున్న పనులు అధికార అనుమతుల పరిధిని దాటి కొనసాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆలూర్ రెవిన్యూ పరిధిలోని లక్కీ ఫామ్ వెంచర్‌లో ఎలాంటి అధికారిక అనుమతి లేకుండానే గృహాల ఏర్పాటు జరుగుతుండటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సంబంధిత శాఖల పర్యవేక్షణ లోపం కారణంగా ఈ కార్యకలాపాలు నిర్బంధం లేకుండా సాగుతున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇదే సమయంలో గ్రామ పంచాయతీ ఆదాయానికి నష్టం వాటిల్లుతున్నా, బాధ్యత వహించాల్సిన అధికారులు స్పందించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. వీకెండ్‌లలో ఫామ్ హౌస్‌లను అద్దెకు ఇస్తూ వ్యాపారం కొనసాగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు భావిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకుని తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. మా గ్రామంలో అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వారికి ఇప్పటికే నోటీసులు జారీ చేశాం. వారికి తగిన సమాధానం ఇవ్వాలని సూచించాం. స్పందన లభించని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటాం. అలాగే పంచాయతీ అనుమతి లేకుండా కొత్తగా నిర్మాణాలు చేపడితే కూడా కఠిన చర్యలు తప్పవు.
- ఆలూరు గ్రామపంచాయతీ కార్యదర్శి జంగం శివకుమార్.

## శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

## మున్సిపల్ చైర్ పర్సన్ పద్మ శరత్ రెడ్డి..

బోధన్, ఏప్రిల్ 16(విజన్ ఆంధ్ర) : తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని శక్కర్ నగర్ లో గల బస్తీ దవాఖానలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి మైనారిటీ నిరుద్యోగ యువతి యువకులకు సూచించారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్, మీడియం ఎంటర్ప్రైజెస్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని గురువారం చైర్ పర్సన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూనియర్ సాఫ్ట్ వేర్ డెవలపర్, సెల్ఫ్ ఎంప్లాయ్ టైలర్ కోర్సులను మూడు నెలల కాలం పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతి యువకులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, రామరాజు, మీర్ గౌస్, రవి, మాజీ కౌన్సిలర్లు మీర్ నజీర్ అలీ, శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్, విష్ణు వర్ధన్ రెడ్డి, నిర్వాహకులు రుబియా, వీరు తదితరులు ఉన్నారు.

## ఏకలవ్య విద్యార్థుల నూరు శాతం ఉత్తీర్ణత

కారేపల్లి,ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర) : సింగరేణి మండల పరిధిలోని రేలకాయలపల్లి పరిధిలోని ఏకలవ్య పాఠశాలలో గురువారం ప్రకటించిన సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. 55 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు తలమానికంగా నిలిచారు. ఈ ఫలితాల్లో విద్యార్థిని శ్రీహిత 68 శాతం మార్కులతో మొదటి స్థానాన్ని సాధించగా, ఎం. శివ 67 శాతం మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఇతర విద్యార్థులు మంచి మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్ఠను పెంచారు. పాఠశాల, ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్, హరీష్ కుమార్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు కృషి, తల్లిదండ్రుల సహకారంతో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని అన్నారు.
ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

# పెద్దకొత్తపల్లి ఎస్సి హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

### హాస్టలను సందర్శించిన బిఆర్ఎస్వీ జిల్లా నాయకుడు డి

కొల్లాపూర్ ఏప్రిల్ 16 : (విజన్ ఆంధ్ర) నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి పట్టణ కేంద్రంలో ఉన్న ఎస్సీ ఎస్సీ హాస్టలను జిల్లా బిఆర్ఎస్వీ నాయకుడు డి శేఖర్ సందర్శించారు, ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్ మాట్లాడుతూ, పెద్దకొత్తపల్లి సాంఘిక సంక్షేమ హాస్టల్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్టల్ అయిపోవడానికి వచ్చిన ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం సబ్బుల బిల్లును విడుదల చేయలేదు అని అన్నారు. తక్షణమే విద్యార్థులకు బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ లో టాయిలెట్స్ డోర్లను ఏర్పాటు చేసి స్థానిక సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వా డిమాండ్ చేశారు. అలాగే హాస్టల్ మెనూ అమలు చేయాలని విద్యార్థులకు నాణ్యత మైన భోజనం అందించాలని అధికారులను కోరారు.



## నవోదయ సీటు సాధించిన విద్యార్థినిని అభినందించిన మండల విద్యాశాఖ అధికారి ఇమాన్యుయల్



?కొల్లాపూర్ ఏప్రిల్ 16 : (విజన్ ఆంధ్ర) కష్టపడి చదివితే విజయం వరిస్తుందని లచ్చనాయక్ తండాకు చెందిన విద్యార్థిని హనీ దీప నిరూపించింది. కొల్లాపూర్ మండలం లచ్చనాయక్ తండాకు చెందిన సీతారాం కుమార్తె హనీ దీప, ఇటీవల వెలువడిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి సీటు సాధించింది. విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి ?హనీ దీప సాధించిన ఈ గొప్ప విజయాన్ని పురస్కరించుకొని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఇమాన్యుయల్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సరైన పట్టుదలతో ఉంటే నవోదయ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో సీట్లు సాధించవచ్చని అందుకు ఉదాహరణ ఈ విద్యార్థిని హనీ దీప నిరూపించింది అని ఎంఈఓ అన్నారు. అలాగే గిరిజన బిడ్డలు చదువులో రాణించడం గర్వకారణం అని

గిరిజన ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు పాల్గొని, తండా నుంచి ఒక విద్యార్థిని జాతీయ స్థాయి విద్యా సంస్థకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఆదర్శంగా హనీ దీప: మారుమూల తండా నుంచి వచ్చి, పరిమిత వనరులతో నవోదయ సీటు సాధించిన హనీ దీపను ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని వారు కోరారు. తల్లిదండ్రుల ఆనందం తన కుమార్తె విజయం వెనుక ఉపాధ్యాయుల కృషి, ఎంఈఓ గారి ప్రోత్సాహం ఉందని హనీ దీప తండ్రి సీతారాం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గిరిజన సంఘాల ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొని హనీ దీపకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. హనీ దీపకు మరియు వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శంకర్ రమేష్, చందు, బాలాజీ, మూర్తి, దశరథం, రాజేష్, హోమ్ గార్డ్ గోపాల్, హుస్సేన్ సీతారామ్ పాల్గొన్నారు.

## మల్లూర్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశం

### పీహెచ్‌సీని సీఎస్‌సీగా అప్‌గ్రేడ్ చేయాలని మాజీ ఎంపీపీ డిమాండ్

### ఓసీపీ డేంజర్ జోన్ సర్వేపై నిర్వాసితుల ఆగ్రహం

మల్లూర్, ఏప్రిల్ 16 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచర్లలోని రైతు వేదికలో గురువారం 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రణాళికలో భాగంగా మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి జె. బాపు పర్యవేక్షణలో, ఇంచార్జి ఎంపీడీఓ శ్రీరామ్మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రభుత్వ పథకాల అమలు తీరును, లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు మాట్లాడుతూ.. స్థానిక ప్రజల అవసరాల దృష్ట్యా తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అప్‌గ్రేడ్ చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. అనంతరం తాడిచర్ల టీఎస్ జెన్కో ఓసీపీ 500 మీటర్ల డేంజర్ జోన్ పరిధిలోని నిర్వాసితుల సమస్యలను బండి సుధాకర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రెవెన్యూ అధికారులు నిర్వహించిన సర్వే తప్పుల తడకగా ఉందని, ఎవరి ఆదేశాలతో ఇటువంటి నివేదికలు తయారు చేశారని ఆయన నిలదీశారు. స్థానిక నిర్వాసితులకు న్యాయం జరగని పక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బండి స్వామి, జంగిడి శ్రీనివాస్, బండారి నర్సింగం, కొండ రాజమ్మ, గద్దం క్రాంతి, మేకల రాజయ్య యాదవ్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## శాఖల సమన్వయంతో ప్రగతి వేగవంతం

కొడిమ్యాల,ఏప్రిల్ 16,(విజన్ ఆంధ్ర ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలోని అక్షయ గార్డెన్‌లో గురువారం మండల సభ నిర్వహించారు. ఎంపీడీఓ స్వరూప ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ స్వరూప మాట్లాడుతూ ప్రగతి ప్రణాళికను విజయవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో పారదర్శకత, నాణ్యత పాటించాలని, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మండల వ్యవసాయాధికారి జ్యోతి మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లేలా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతులను ప్రోత్సహిస్తున్నామని, రైతులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. పోలీసులు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు, బాలికల భద్రతకు షీ టీం లు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని, ఈవ్‌టీజింగ్, వేధింపులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని, సమస్యలు ఎదురైతే షీ టీంను సంప్రదించాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అందే సేవలను మరింత మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. శాఖల మధ్య సమన్వయం పెంచి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంకల్పించినట్లు వెల్లడించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి సత్యం, మండల స్పెషల్ ఆఫీసర్ లత, వివిధ శాఖల మండల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు నరికిన ఘటనపై చర్య

కొడిమ్యాల,ఏప్రిల్ 16(విజన్ ఆంధ్ర) జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిప్పాయపల్లె గ్రామంలో అనుమతులు లేకుండా చెట్లు నరికిన ఘటనపై అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. గత కొద్ది రోజుల క్రితం చెట్లను కొట్టివేయగా జిల్లా కేంద్రంలోని ప్రజావాణి లో గ్రామానికి చెందిన యువకులు ఫిర్యాదు చేశారు,ఫిర్యాదు పై విచారణ జరిపిన అధికారులు, సర్పంచ్ ల్యాగల రాజేశం అనుమతులు లేకుండా చెట్లను కొట్టివేయించాడని గుర్తించి కేసు నమోదు చేశారు.

అటవీ శాఖ అధికారి గులాం మొయినుద్దీన్ మాట్లాడుతూ, ప్రకృతి సంపదను కాపాడటమే తమ ప్రధాన బాధ్యత అని, అనుమతులు లేకుండా చెట్లను నరికితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఖమ్మం జిల్లా పోలీసులు

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) : అలైవ్... అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా పోలీసులు, సామాన్య ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వివిధ రకాల కార్యక్రమాలను చేపడుతున్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన చర్యలు , హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాముఖ్యత, డ్రైవర్ లకు కంటి పరీక్షలు , విద్యార్థులతో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యానికి కృషి చేస్తున్నారు.

హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, అతివేగాన్ని నియంత్రించడం ద్వారా సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని –

ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు.

రోడ్డు భద్రతపై నాలుగోవ రోజు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం మార్కెట్ కు వచ్చే ఆటో, ట్రాలీ డ్రైవర్లకు, రైతులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు మీ కోసం ఇంట్లో ఎదురుచూసే భార్యాపిల్లలను గుర్తుకు తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు



పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.

డ్రైవర్లకు కంటి చూపు పరీక్షలు చేయించిన ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్

డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని ఇన్స్పెక్టర్ కరుణాకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ నాలుగోవ రోజు కార్యక్రమంలో భగంగా ఆటో డ్రైవర్ల అవగాహన కార్యక్రమం టౌన్ ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో వాహనాల డ్రైవర్లకు,పోలీస్ సిబ్బందికి రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో, కారు డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం ద్వారా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

రోడ్డు భద్రతా జీవన శైలి లో భాగం – వైరా ఏసీపీ సారంగపాణి

రోడ్డు భద్రతను జీవనశైలిలో భాగం చేసుకోవాలని వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు. గురువారం జరిగిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా, వైరా పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మితిమీరిన వేగం, నిర్లక్ష్యం, రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదల్లో మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. హెల్మెట్లు, సీట్ బెల్టులు వాడటం యొక్క ప్రాముఖ్యతపై ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో సిఐ వెంకటప్రసాద్, ఎస్సై రామారావు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

## మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తిరుమల



కాటారం, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర) : మహిళల స్వయంకృషితో టైలరింగ్ ఎంబ్రాయిడింగ్ కుట్లు అల్లికలు ద్వారా లక్షల రూపాయలు అర్జించే అవకాశం ఉంటుందని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల అన్నారు . గురువారం కాటారం రైతు వేదికలో జరుగుతున్న ఉచిత టైలరింగ్ శిక్షణ ముగింపు కార్యక్రమములో డిఆర్డిఏ పిడి బాలకృష్ణతో కలిసి పాల్గొన్నారు. సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే ప్రధాన ఉద్దేశంతో మేనిఫెస్టో కమిటీ చైర్మన్, ఐ టి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆలోచనతో ఇందిరమ్మ క్యాంటీన్లు, ఆర్టీసీ బస్సులు, వడ్డీలేని రుణాలు , పెట్రోల్ పంపులు, టైలరింగ్ ఉపాధి శిక్షణ కేంద్రాలను మహిళలకు కేటాయిస్తున్నారని, మహిళలంతా సదవకాశాన్ని వినియోగించుకొని వ్యాపారవేత్తలుగా పారిశ్రామిక సంస్థలను నెలకొల్పాలని అన్నారు. ఏపీఎం రవికుమార్, మండల సమైక్య అధ్యక్షురాలు ఫరహాన బేగం, సీసీలు రవికుమార్ , లక్ష్మి , సారక్క మాధవి, టైలరింగ్ శిక్షకులు సృజన, కల్పన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాల్కొండ లో ప్రజా పాలన - ప్రగతి



బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్.సి) ఏప్రిల్ 16:- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిజామాబాదు జిల్లా బాల్కొండ లో జరిగింది.ఉపాధి హామీ పనుల్లో అవినీతి ఊశిదని వన్నెల్ కు చెందిన రామనాథశీ సభ దృష్టికి తెచ్చారు. ఉపాధి హామీ కూలీలను పనీ చేసి స్థలానికి పిలు పించుకోని నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (ఎన్. ఏం. ఏం. ఎస్ )యాప్ ద్వారా 10 నిముషాలు ఫోటోలు దిగి కూలీలని ఆటోలలో ఇంటికి పంపిస్తు న్నారని పనులు మాత్రం జరగటం లేదని గత ఆరు నెలల క్రితం ప్రారంభించిన చిన్న పనీ కూడా పూర్తి కాలేదని బాల్కొండ ఉప సర్పంచ్ గాండ్ల రాజేందర్ సభ దృష్టికి తెచ్చారు.స్థాయి సమావేశం విజయ భాస్కర్ రెడ్డి ఎంపీడీఓ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమాలపై సమీక్ష లబ్ధిదారుల వివరణ, 10 థీములపై అన్ని శాఖల మండల స్థాయి అధికారుల రిపోర్టులు వివరణ సమీక్ష ,సమస్యలను సమీక్షించి విజయవంతంగా మండల స్థాయి సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్ర మంలో తాసిల్దార్ శ్రీనివాస్,అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు మండల స్థాయి అధికారులు ఇతరులు పాల్గొన్నారు.

కొత్త కూలిలకు చోటు లేదు

గత 20 సంవత్సరాల నుండి ఉపాధి హామీ కూలీలుగా చేరేందుకు ఉత్సాహంఉన్న ఉపాధి హామీ అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ కొత్త వారికి అవకాశం లేదని చెప్పుతు న్నారని నిజామాబాదు జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ అధ్యక్షులు నర్సింగ్ రావు ఆరోపించారు.గత 20 సంవ త్సరాలనుండి ఉన్న కూలీలే నేటికీ ఉపాధి కూలీలుగా పనీ చేస్తున్నారని,ఒకవేళ కొత్త వారిని తీసుకుంటే మా గుర్తు ఎక్కడ బయట పడుతుందని ఫీల్డ్ అసిస్టెంట్ నుండి మండల ఏ. పి. ఓ లకు భయం పుడు తుందని ఆరోపించారు. ఈ చట్టాన్ని కొందరు దుర్వినియోగం చేస్తు న్నారని మండలంలోని తదితర గ్రామాలలో ఉపాధిహామీ పనులు చేయకుండానే ఐరిష్ ఫోటోలు తీసుకొని వారానికి 300 రూపా యలు తీసుకొని ఉపాధి హామీ పనులు చేయకపోయినా మాకు డబ్బులు ఇస్తే మేము అంతా చూసుకుంటా మని ఫీల్డ్ అసిస్టెంట్స్ నుండి మండల ఏ.పీ.ఓ ఇదే పద్ధతిలో వ్యవ హరిస్తున్నారు,రోజుకు రెండు సార్లు ఫోటోలు తీసుకోవడం పనులు చేయకుండానే పని జరిగినట్టుగా నమోదు చేస్తు న్నారు. ఈ అవినీతి ఫీల్డ్ అసిస్టెంట్ నుండి జిల్లా పి. డి. డి. ఆర్. డి.ఏ అధికారికి తెలిసిన ఏమి తెలియనట్లు వ్యవహరిస్తు న్నారని వారు ఆరోపించారు. ఖిల్లాలో ముల్ల పొదలు తీయడం లేదు

1059 లో ఏర్పడ్డా అల్లా కొండ ఖిల్లాలో పురాతన కట్టడాల చుట్టూ ముల్ల పొదలు చేరుకొని ఉన్నాయని వీటిని ఉపాధి కూలిలతో తొలగించాలని అల్ల కొండ ఖిల్లా పరిరక్షణ సమితి కార్యదర్శి నర్సింగ్ రావు ఉపాధి అధికారుల్ని కోరిన పట్టించు కోవడం లేదని ఆరోపించారు.ఖిల్లా లో ఉపాధి కూలిలతో పనులు చేపట్టాలని ఉన్నత అధికారులు చెప్పిన కూడా మండల ఏ. పి. ఓ పట్టించు కోవడం లేదని, ఊరి బయట ఏమాత్రం ప్రజలకు ఉపయోగం లేని పనులు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి పకడ్బందీ చర్యలు...

ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఏప్రిల్ 16(విజన్ ఆంధ్ర) : ప్రజలకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి, భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ భూ భారతి పైలట్ పోర్టల్ ప్రాజెక్ట్ అమలు పై రెవెన్యూ, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలకు పరిష్కారం కోసం రెవెన్యూ, ల్యాండ్ సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు క్రిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ ను ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంలో ప్రవేశపెట్టిందని అన్నారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద భూములు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ లు అందించే దిశగా ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ రూపొందించామని అన్నారు.

రైతులు ఇంటి వద్ద నుంచి కూడా స్లాట్ బుకింగ్ చేసుకునేలా పోర్టల్ తయారు చేశామని, రైతులు లాగిన్ కాగానే భూమి వివరాలు కనిపిస్తాయని, ఎన్ని ఎకరాలకు సర్వే కావాలో కోరితే అందుకు సంబంధించిన ఫీజు చెల్లించిన తర్వాత గ్రామంలోని లైసెన్స్ సర్వేయర్ లాగిన్ కు వెళ్తాయని, రెండు రోజుల్లో ఆ రైతు భూమికి సరిహద్దు ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి ఏడు రోజుల లోపు సర్వే పూర్తి చేస్తారని, ఈ వివరాలను సర్వేయర్ సిస్టంలో నమోదు చేశాక దరఖాస్తుదారుడైన రైతు సర్వే మ్యాప్ నకు యూనిక్, భూధార్ నెంబర్లు కేటాయిస్తారని భూభారతి పోర్టల్ లో కూడా వివరాలు నిక్షిప్తమవుతాయని అన్నారు.

సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ జనరేట్ చేసి పోర్టల్ లో అప్లోడ్ చేస్తారని ఈ ప్రక్రియలు దరఖాస్తు రిజిస్ట్రేషన్ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తి వరకు ప్రతి దశలో పౌరుల రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు మెసేజ్ వస్తాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ముందుగా కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ అమలు చేస్తున్నట్లు తెలిపారు.

భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, భూ భారతి కింద ఉన్న దరఖాస్తులన్నింటిని త్వరితగతిన పరిష్కారించేందుకు అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దారు సైదులు, కలెక్టరేట్ భూ భారతి సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన కొయ్యురు సర్పంచ్ కొండ రాజమ్మ

మల్హర్, ఏప్రిల్ 15 విజన్ ఆంధ్ర రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తన స్వగ్రామమైన ధన్వాడ పర్యటనలో భాగంగా, బుధవారం కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి కుటుంబ సభ్యులను కలిసిన అనంతరం, కొయ్యూరు గ్రామానికి సంబంధించిన పలు పెండింగ్ అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనపై మంత్రితో చర్చించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

## కలెక్టర్ దీపక్ తివారీ

కొడంగల్, ఏప్రిల్ 16(విజన్ ఆంధ్ర ): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే మండల సభ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం బొంరాస్ పేట్ మండలం రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన మండల సభ లో పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన మండల సభల ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. మండల సభకు అధికారులతో కలిసి హాజరై 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారుల ద్వారా చదివి వినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజాపాలన – ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, అభివృద్ధి పనుల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుందని, ఈ పథకాల ప్రగతి వివరాలను ప్రజలకు వివరించి పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు రాయితీ గ్యాస్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణ సదుపాయం, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ వ్యాపార రంగాలలో ప్రోత్సాహం, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. 2026-27 సంవత్సరానికి ప్రైమరీ స్కూల్స్ కు అల్పాహారం, ఇంటర్ మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకం కొత్త పతకాలను ప్రభుత్వం ప్రవేశ పెడుతుందని తెలిపారు. అర్హత కలిగిన వారందరికీ వంద శాతం ప్రభుత్వ పథకా ల అమలు జరుగుతుందని, మండల జనాభా ప్రకారము అభివృధి పనులు చేపడతామని , మీకు ఉన్న సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ముందుగా సంబంధిత శాఖల వారిగా ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా పలు పథకాల లబ్ధిదారులు తమ అనుభవాలు, అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై రోడ్లు , భూ సర్వే , పంచాయతీ, మండల అభివృద్ధి పనులకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

ఈ కార్యక్రమంలో జడ్ పి సి ఇ ఓ సుధీర్ ,గ్రంథాలయ చైర్మెన్ రాజేశ్వర్ రెడ్డి, బొంరాస్ పేట్ తహసీల్దార్ పద్మావతి, ఎం పి డి ఓ వెంకన్న గౌడ్, సర్పంచ్ విరేశం , ఎం పి ఓ రవి ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్ రాజకీయాల్లో 'నకిలీ' పోరాటాలు..

## ప్రజల సమస్యలే పెట్టుబడిగా 'బ్లాక్ మెయిల్' దందా!

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 – (విజన్ ఆంధ్ర); రాజకీయమంటే ప్రజా సేవ.. కానీ నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రాజకీయం అంటే కొందరికి 'వ్యాపారం'గా మారిపోయింది. ప్రజా సమస్యలను పరిష్కరించడం పక్కన పెట్టి, వాటినే అడ్డం పెట్టుకుని ఆర్థిక లావాదేవీలు జరిపే నకిలీ నాయకుల ముసుగును తొలగించాల్సిన సమయం ఆసన్నమైందని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

**సమస్యల సుడిగుండంలో ప్రజలు**

నిజాంపేట్ కార్పొరేషన్ మొదలుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా సమస్యలు తిష్టవేశాయి.

ఏళ్లుగా వేధిస్తున్న మంచినీటి కొరత, అధ్వాన్నమైన డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లపై గుంతలు, స్ట్రీట్ లైట్లు లేకపోవడంతో నిత్యం జరుగుతున్న ప్రమాదాలు, కాలనీలలోని పార్కుల్లో పిల్లల ఆటవస్తువులు విరిగిపోయినా పట్టించుకునే నాథుడే లేడు.

యువతను పీడిస్తున్న గంజాయి మహమ్మారి, పేదలకు దక్కని రేషన్ కార్డులు, సొంత ఇళ్లు, హిందూ స్మశాన వాటికల కొరత, అరకొర ఆర్టీసీ బస్సులు.. ఇలా ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.

**అక్రమ నిర్మాణాలపై 'వ్యూహాత్మక' పోరాటాలు!**

కొంతమంది నాయకులు ఈ సమస్యలపై గళమెత్తుతున్నట్లు సోషల్ మీడియాలో భారీగా ప్రచారం చేసుకుంటున్నారు. ముఖ్యంగా భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలపై వీరు చేసే హడావుడి అంతా ఇంతా కాదు. అయితే, ఈ పోరాటాల వెనుక అసలు కథ వేరే ఉంది. ఒక సంస్థ అక్రమాలకు పాల్పడుతోందని సోషల్ మీడియాలో రచ్చ చేయడం, ఆ తర్వాత సదరు సంస్థలతో లేదా వ్యక్తులతో తెరవెనుక 'రాజీ' (ౡవ్శ్రీవఎవత్ఀం) కుదుర్చుకోవడం ఇప్పుడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బహిరంగ రహస్యం. పాత కబ్జాలు పూర్తవుతున్నా వీరు అటువైపు కన్నెత్తి కూడా చూడరు. ఇలా ప్రజల సమస్యలను అడ్డం పెట్టుకుని భయపెట్టి డబ్బులు వసూలు చేసే వీరు ప్రజా సేవకులా? అని మేధావులు ప్రశ్నిస్తున్నారు.

**నిజమైన సేవకుడెవరు?**

ప్రచారాల కోసం కాకుండా, ఎలాంటి ఆశ ఆశించకుండా ప్రజల కోసం పనిచేసేవారే నిజమైన నాయకులు.

"ప్రజలకు మేలు జరిగితే చాలు, వారి ఆశీస్సులు ఉంటే అదే పదివేలు" అని భావించేవారే నిజమైన ప్రజా సేవకులు. వారికి సోషల్ మీడియా పోకడలు, ప్రచార ఆర్భాటాలు అవసరం లేదు.

కుత్బుల్లాపూర్ ప్రజలు విజ్ఞులు. సమస్యలను అడ్డం పెట్టుకుని పబ్బం గడుపుకునే నకిలీ నాయకులకు, నిజాయితీగా పనిచేసే సేవకులకు మధ్య తేడాను వారు గమనిస్తూనే ఉన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజల ఆవేదనను వాడుకునే నాయకులపై ప్రజలే తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉంది అని– గజ్జెల్లి సంతోష్ కుమార్ అన్నారు.

విజన్ ఆంధ్ర నోట్: ప్రజల పక్షాన నిలబడి, అక్రమాలను ప్రశ్నిస్తూ సామాజిక స్పృహతో ఈ కథనాన్ని అందించిన గజ్జెల్లి సంతోష్ కుమార్ కి ధన్యవాదాలు.

# భూపాలపల్లి డిసిసి కార్యదర్శిగా ఇందారపు చంద్రయ్య నియామకం



మల్హార్, ఏప్రిల్ 16 విజన్ ఆంధ్ర : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా మల్హార్ మండలానికి చెందిన సీనియర్ నాయకులు ఇందారపు చంద్రయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కర్ణకర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ బలోపేతానికి చంద్రయ్య అందిస్తున్న సేవలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించినట్లు అధ్యక్షులు పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు, ట్రెడ్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణకర్ కు, సర్పంచ్ బండి స్వామి, మాజీ సర్పంచ్ దన్నపనేని అశోక్ రావు, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య కు అలాగే పార్టీ ముఖ్య నాయకులకు చంద్రయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రమశిక్షణతో మెలుగుతూ, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. చంద్రయ్య నియామకం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్డు నిబంధనలను పాటిస్తే రక్షణ 'అరైవ్–అలైవ్'

## - DSP సతీష్ కుమార్ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక మండల స్థాయి కార్యక్రమం

బూర్గంపాడు మండల ప్రతినిధి ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జమలారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండలస్థాయి ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అధికారులు నేడు రోడ్డు ప్రమాదాల నివారణకై 'అరైవ్--అలైవ్' కార్యక్రమం నిర్వహించి ప్రజలకు పలు అంశాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాల్వంచ సర్కిల్ డిఎస్పి సతీష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని,రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్,సీట్‌బెల్ట్ వాడకంపై అవగాహన, సురక్షిత ప్రయాణంపై పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం చేపడుతున్నాము అని అన్నారు. ఇంట్లో నుండి వచ్చే ప్రతి ద్విచక్ర వాహన దారుడు కచ్చితంగా హెల్మెట్ ధరించి బయటికి రావాలని, వాహన పత్రాలు ఫోర్స్ లో ఉండాలని కోరారు. అనంతరం భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటపుల్లయ్య మాట్లాడుతూ వాహనదారులు ఇంట్లో నుండి బయటకు ఎలా క్షేమంగా వెళుతున్నారో అదే "అరైవ్" అని, అదే వాహనదారులు అదేవిధంగా క్షేమంగా ఇంటికి తిరిగి రావడం "అలైవ్" అని అన్నారు, రోడ్డు భద్రత నియమాలను క్షుణ్ణంగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఆయన వివరించారు. అనంతరం ఎంపీడీవో జమలారెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎంత నిధులు వస్తున్నాయి అవి ప్రజలకు ఏ విధంగా, ఏ శాఖ పరంగా ఎంత అందుతున్నాయి అని, స్వయంగా తెలిపే ప్రణాళిక ఇది అని అన్నారు. ఈ కార్యక్రమంలో "అరైవ్--అలైవ్"ఒక భాగమైనప్పటికీ ఇదే ప్రధానమైనదని రోడ్డు భద్రత నియమాలు వాహదారులు తప్పనిసరిగా పాటించాలని, పాదాచారులు కూడా తగు జాగ్రత్తలు తీసుకొని రోడ్ల ఇరువైపుల నడవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు,పలువురు నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మందా నాగరాజు, మండలం ప్రజా ప్రతినిధులు, పాల్వంచ డి.ఎస్.పి సతీష్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య, ఎంపీడీవో జమలారెడ్డి, తహసిల్దార్ ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ చక్రధర చారి, మిషన్ భగీరథ ఏఈ కిషోర్, అగ్రికల్చర్ ఏవో శంకర్, ఇరిగేషన్ ఏఈ ప్రవీణ్ రెడ్డి, హౌసింగ్ ఏఈ ఉదయ్ కిరణ్, ఎలక్ట్రికల్ ఏఈ రామకృష్ణారెడ్డి, ఎంఈఓ ఎదు సింహరాజు, ఐకెపి/ఏపిఎం హిమవంతిని, ఏపీవో విజయలక్ష్మి, పిహెచ్సి ఎంపీ బంజర్ డాక్టర్ నాగరాజు, బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ ముఖ్య వెంకటేశ్వరరావు,స్థానిక ఎస్సై మేడ ప్రసాద్ నాగభూషణం , ఆర్ అండ్బి ఏఈ వంశీ, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ భజన సతీష్ కుమార్ తో పాటు పలువురు నాయకులు, పలు శాఖల అధికారులు, వారి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఎండలకు ఉపశమనం...

# ఉచిత మజ్జిగ పంపిణీ

దౌల్తాబాద్,ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర): వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు దాహార్తిని నివారించేందుకు గణేష్ ఆగ్రో కెమికల్స్ యజమాని గంప రవి గుప్త సేవా కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రంలో ప్రయాణికులు, స్థానిక ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంప రవి గుప్త మాట్లాడుతూ... ఎండల వేళ ప్రజలకు చల్లని పానీయాలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. సమాజానికి తోడ్పాటు అందించే చిన్న ప్రయత్నం కూడా ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంప సతీష్ గుప్తా,గంప వెంకటేష్ గుప్తా, గంప సంతోష్ గుప్తా తదితరులు పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళి

మల్హార్, ఏప్రిల్ 15 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఉత్సాహంగా జరిగాయి. యూత్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే నేడు అందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండి రణదీర్ రావు, రావుల రవి, నరేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు

# బెల్లంపల్లిలో రోడ్డు భద్రతా వారోత్సవాలు – - 4వ రోజు కార్యక్రమాలు

## ప్రభుత్వ అధికారులు ముందుండాలి: ఏసీపీ కిరణ్ కుమార్

బెల్లంపల్లి, ఏప్రిల్ 16 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా, గురువారం "ఎరైవ్ అలైవ్" కార్యక్రమం డే 4 సందర్భంగా "సోషల్ మీడియా మూవ్‌మెంట్ –– ప్రభుత్వ అధికారులు నాయకత్వం అనే థీమ్‌తో పలు కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఏసీపీ వి. కిరణ్ కుమార్ హాజరై పోలీస్ సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు.

నిర్వహించిన ముఖ్య కార్యక్రమాలు

హెల్మెట్ ౘ సీట్ బెల్ట్ అవగాహన

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ఉపయోగించాలి అని సూచించారు. సీఐ శ్రీనివాస్ స్వయంగా సిబ్బందికి హెల్మెట్లు తొడిగించి అవగాహన కల్పించారు.

సోషల్ మీడియా ప్రచారం:

రోడ్డు భద్రతపై ఫోటోలు, సందేశాలను వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

ప్రత్యేక తనిఖీలు:

ఆటో రిక్షాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, రియర్ వ్యూ మిర్రర్లను పరిశీలించారు.

డ్రైవర్లకు కౌన్సెలింగ్:

ఆటో, బస్సు, టాక్సీ, స్కూల్ బస్సు డ్రైవర్లకు ప్రయాణికుల భద్రత, ఓవర్‌లోడింగ్ నివారణ, బాధ్యతాయుత డ్రైవింగ్‌పై సూచనలు ఇచ్చారు.

అధికారుల సూచనలు:

ఈ సందర్భంగా ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. సీఐ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ అలవాటు చేసుకోవాలని, చట్టాన్ని గౌరవించాలని కోరారు.



## అడవుల సంరక్షణ పై ఉపాది కూలీలకు అవగాహన

### -ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ లక్ష్మణ్

మల్హార్, ఏప్రిల్ 16 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల పంచాయతీ పరిధిలోని శాత్రాజ్ పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ లక్ష్మణ్ హాజరై, వేసవి కాలంలో అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూలీలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వన్యప్రాణుల సంరక్షణ కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, అడవులను కాపాడాలని సూచించారు. అడవుల్లో మంటలు చెలరేగకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది మరియు ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ సంఘాల విఓఏలకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైసెస్ పైన శిక్షణ



కొడిమ్యాల,ఏప్రిల్ 16(విజన్ ఆంధ్ర ) మండల కేంద్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ-శ్రీ దుర్గ మండల సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పద్మ అధ్యక్షతన అన్ని గ్రామాల గ్రామ సంఘాల విఓఏలకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైసెస్ పైన ఎపియం మల్లేశం మరియు సిబ్బంది కలిసి శిక్షణ ఇవ్వడం జరిగింది.గ్రామాలలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంక్ లింకేజీ ద్వారా రుణాలు తీసుకొని వ్యాపారాలు ఏర్పాటు చేసుకున్నవారికీ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని అలాగే ఈ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ తీసుకోవడం వలన బ్యాంక్ నుండి ఎక్కువ మొత్తంలో ఋణం ఇవ్వడం జరుగుతుంది.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎపియం మల్లేశం,సీసీలు విరాకుమార్,మరియా,కమలాకుమారి వీణా స్వరూప,మంగ,ఈడి సిఆర్పీ లత, అకౌంటెంట్ సుకన్య, ఆపరేటర్ మాధవి,విఓఏలు పాల్గొన్నారు.

# విద్యార్థి అదృశ్యం: ఆందోళనలో కుటుంబ సభ్యులు

పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర): నగరంలోని గజలరామారం ప్రాంతంలో నివాసముంటున్న ఓ డిగ్రీ విద్యార్థి అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. ములుగు జిల్లా గోవిందరావుపేట గ్రామానికి చెందిన మాచినేని సురేష్ (20) తండ్రి సంధ్యా, ప్రస్తుతం గజలరామారంలో ఉంటూ పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివ శివాని డిగ్రీ కాలేజీలో బి.బి.ఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం ఈ నెల 16-04-2018న సురేష్‌కు పరీక్ష ఉండటంతో కాలేజీకి వెళ్లాడు. ఉదయం 11:45 గంటలకు పరీక్ష ముగించుకుని నేరుగా తాను ఉంటున్న హాస్టల్ గదికి చేరుకున్నాడు. అక్కడ డ్రెస్ మార్చుకుని, తన బ్యాగులో బట్టలు సర్దుకుని, తన స్నేహితుడి మొబైల్ ఫోన్ తీసుకుని బయటకు వెళ్లినట్లు తెలిసింది.

బయటకు వెళ్లిన సురేష్ ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన స్నేహితులు అతడికి ఫోన్ చేయగా, ఫోన్ స్విచ్ ఆఫ్ అని వస్తోంది. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినప్పటికీ సురేష్ ఆచూకీ లభించలేదు. దీంతో చేసేదేమీ లేక బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సురేష్ గురించి ఏవైనా వివరాలు తెలిసిన వారు ఈ క్రింది నంబర్‌ను

### విద్యార్థి అదృశ్యం: ఆందోళనలో కుటుంబ సభ్యులు

### పరీక్ష రాసి హాస్టల్‌కు వెళ్లిన యువకుడు అదృశ్యం

### -- గజలరామారంలో ఘటన



సంప్రదించాలని కోరారు. పేరు: మాచినేని సురేష్

వయస్సు: 20 ఏళ్లు, సొంత ఊరు : గోవిందరావుపేట, ములుగు జిల్లా.

ఫోన్ నంబర్:9121303498

గమనిక: ఈ వార్తను సాధ్యమైనంత ఎక్కువ మందికి చేరవేసి, ఆ విద్యార్థి ఆచూకీ కనుగొనడంలో సహకరించవలసిందిగా పేట్ బషీరాబాద్ ఎస్ హెచ్ ఓ విజయ వర్ధన్ విజ్ఞప్తి చేశారు.

# రేషన్ దుకాణాల వద్ద భారీ క్యూలైన్లు

### – మూడు నెలల బియ్యం పంపిణీతో పెరిగిన రద్దీ

### -ఏప్రిల్ నెల మొత్తం రేషన్ పంపిణీ ఆందోళన చెందవద్దన్న అధికారులు

చర్ల,ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర): మూడు నెలల కోటాను ఒకేసారి ప్రభుత్వం విడుదల చేయడంతో రేషన్ షాపుల వద్ద బారులు తీరిన జనం. కొన్ని చోట్ల నిల్వలు లేకపోవడంతో కార్డుదారుల ఎదురుచూపులు. సమయపాలన పాటించని కొన్ని దుకాణాల తీరుపై ప్రజల అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలని నిర్ణయించడంతో, రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల వద్ద సందడి నెలకొంది. సాధారణంగా ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మాత్రమే పంపిణీ జరిగేది, కానీ ఈసారి భారీ మొత్తంలో బియ్యం ఇస్తుండటంతో లబ్ధిదారులు వేకువజాము నుంచే క్యూ కడుతున్నారు.

ప్రజల ఇబ్బందులు క్షేత్రస్థాయి పరిస్థితి

పెరిగిన రద్దీ కారణంగా కొన్ని చోట్ల గందరగోళం నెలకొంది,

స్టాక్ కొరత ఏర్పడింది కొన్ని షాపుల్లో బియ్యం నిల్వలు అయిపోవడంతో ప్రజలు నిరాశతో వెనుదిరుగుతున్నారు

పంపిణీలో జాప్యం జరుగుతుందని ఆరోపణ నిల్వలు ఉన్నప్పటికీ, సిబ్బంది సరైన సమయానికి దుకాణాలను తెరవకపోవడం వల్ల ఎండలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,

సాంకేతిక సమస్యలు తలెత్తడం తో ఒకేసారి సర్వర్లపై ఒత్తిడి పెరగడం వల్ల కూడా పంపిణీ నెమ్మదిగా సాగుతోంది ఈ విషయంలో అధికారులను వివరణ అడగ్గా ఎవరూ ఆందోళన చెందవద్దు

రద్దీని దృష్టిలో ఉంచుకుని పంపిణీ గడువును పొడిగించడం జరిగింది. ఈ ఏప్రిల్ నెల మొత్తం రేషన్ పంపిణీ కొనసాగుతుంది, అర్హులైన ప్రతి ఒక్కరికీ బియ్యం అందుతాయి. కాబట్టి ప్రజలు గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు, రేషన్ కార్డుదారులు మీ ప్రాంతంలోని షాపుల్లో రద్దీని బట్టి అనుకూలమైన సమయంలో వెళ్లి బియ్యం తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు. పంపిణీ విషయంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లవచ్చు అని అధికారులు తెలియజేశారు.

# ఖాకీల వెనుక కమ్మని మమకారం: పోలీస్ స్టేషనే ఆ కానిస్టేబుల్ కు 'పుట్టిల్లు'!

**- జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో అపూర్వ ఘట్టం**

**- అనాథ కానిస్టేబుల్‌కు ఘనంగా సీమంతం నిర్వహించిన సిబ్బంది**

**- తండ్రిగా ఎస్‌హెచ్‌ఓ గడ్డం మల్లేశ్.. అండగా నిలిచిన తోటి ఉద్యోగులు**

జీడిమెట్ల, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర): శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ కఠినంగా కనిపించే ఆ ఖాకీ దుస్తుల వెనుక.. కల్మషం లేని కరుణ, ఆత్మీయత ఉట్టిపడే అనుబంధం దాగి ఉందని జీడిమెట్ల పోలీసులు నిరూపించారు. తల్లిదండ్రులు లేని ఓ మహిళా కానిస్టేబుల్‌కు తామే 'పుట్టిల్లు' అయ్యారు. ఎస్‌హెచ్‌ఓ తండ్రిగా మారగా, తోటి సిబ్బంది అన్నాచెల్లెళ్లుగా మారి ఆమెకు అత్యంత వైభవంగా సీమంతం వేడుకను నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు.

తల్లిదండ్రులు లేని లోటు తెలియకుండా..

జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న సవిత చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయారు. ఇటీవల ఆమె గర్భం దాల్చారు. సాధారణంగా మహిళలకు గర్భవతిగా ఉన్న సమయంలో పుట్టింటి వారు సీమంతం నిర్వహించడం ఒక మధురమైన వేడుక. కానీ, తనకు ఆ భాగ్యం లేదని సవిత పడుతున్న అంతర్మథనాన్ని స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) గడ్డం మల్లేశ్ గుర్తించారు.

స్టేషనే వేదిక.. ఎస్‌హెచ్‌ఓనే పెద్దదిక్కు!

సవిత మనసులోని బాధను తుడిచివేయాలని సంకల్పించిన ఎస్‌హెచ్‌ఓ మల్లేశ్, పోలీస్ స్టేషన్‌నే ఆమె పుట్టిల్లుగా మార్చాలని నిర్ణయించారు. ఈ క్రమంలో ఆయన స్వయంగా తండ్రి పాత్రను పోషించగా, తోటి సిబ్బంది అంతా ఒకే కుటుంబంగా ఏకమయ్యారు. విధి నిర్వహణలోని ఒత్తిడిని పక్కనపెట్టి, అందరూ ఉత్సాహంగా వేడుకలో పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా వేడుక

స్టేషన్ ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. కొత్త చీర, గాజులు, పసుపు-కుంకుమ, రకరకాల స్వీట్లు, పండ్లతో సవితను ముస్తాబు చేశారు. మహిళా కానిస్టేబుళ్లు సవితకు గాజులు తొడిగి, పూలు పెట్టి హారతులు ఇచ్చారు. ఎస్‌హెచ్‌ఓ మల్లేశ్, ఇతర అధికారులు అండగా నిలిచి ఆశీర్వదించారు. ఒక అనాథ బిడ్డకు పుట్టింటి వారు ఏ విధంగా అయితే వేడుక నిర్వహిస్తారో, అంతకంటే మిన్నగా ఈ కార్యక్రమం జరగడం విశేషం.

బాస్ అంటే 'పెద్దదిక్కు' అని నిరూపణ

"పోలీస్ అంటే కేవలం లాఠీ పట్టి శాసించేవారు మాత్రమే కాదు.. కష్టసుఖాల్లో తోడుండే ఒక కుటుంబ సభ్యుడు కూడా" అని ఈ ఘటన ద్వారా ఎస్‌హెచ్‌ఓ మల్లేశ్ నిరూపించారు. నిత్యం నేరస్తుల వేట, కేసుల



దర్యాప్తులో నిమగ్నమై ఉండే పోలీసులు.. తమ తోటి ఉద్యోగి కోసం చూపిన ఈ చొరవ స్థానికుల మనసు గెలుచుకుంది. "సవితకు మేమంతా ఉన్నాం" అనే భరోసా కల్పించిన జీడిమెట్ల పోలీస్ సిబ్బందిపై ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో, ప్రజల్లో ప్రశంసల జల్లు కురుస్తోంది. ఖాకీల ఈ 'మమకారం' పోలీస్ శాఖపై ఉన్న గౌరవాన్ని మరింత పెంచింది.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేసిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు.

బాన్సువాడ ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర). ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును గురువారం బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి అంజావా గణేష్ ఆధ్వర్యంలో మాజీ ఎంపిటిసి సభ్యురాలు చేతుల మీద గా అందజేశారు. బోర్లం గ్రామాని కి చెందిన మహమ్మద్ రఫాత్ ఖాన్ o/0 అయూబుఖాన్ గత ఆరు నెలల కింద కాలు విరిగిశాస్త్ర చికిత్స చేసుకొని అనారోగ్యం తో బాధ పడుతున్న రఫాత్ ఖాన్ కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో 60,000 చెక్కు మంజూరు చేయబడింది. ఆ కుటుంబానికి ఈ చెక్కు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి మంత్రి అంజవ్వ గణేష్ ఆధ్వర్యం లో బోర్లశీ గ్రామమాజీ ఎంపీటీసీ సభ్యురాలు శ్రీమతి శ్రావణి దేవేందర్ రెడ్డి చేతుల మీదుగా ఈచెక్కు ను పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో మైనార్టీ బోర్లం గ్రామ మజీద్ మాజీ సదర్స్ షేక్ మహబూబ్, దడిగ హైమద్ ,హర్షద్ ఖాన్ , ఆరిఫ్ సెట్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## డిగ్రీ అడ్మిషన్ల కొరకు దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్స్ ప్రారంభమైనవి

### ప్రిన్సిపల్ జన్ను విజయ్ కుమార్

మహాదేవపూర్ ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండలం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహాదేవపూర్ లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను దోస్త్ ద్వారా అడ్మిషన్లు ప్రారంభమైనవని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులు కళాశాలలో అందుబాటులో ఉన్న , బీఏ, బీకాం.సిఎ, బీఎస్సీ బీ జెడ్ సి, బీఎస్సీ ఎంపీసీఎస్ లలో సీట్లు అందుబాటులో ఉన్నాయని డిగ్రీ కళాశాల పరిధిలో గల మహాదేవపూర్, పంకన, కాటారం ,మహాముత్తారం, మలహర్ రావు మండలాలకు సంబంధించిన విద్యార్థులు దోస్తు అడ్మిషన్లు ఆన్లైన్ ద్వారా పొందవచ్చునని, అదేవిధంగా కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధనా తరగతులు నిర్వహించబడుననీ, లైబ్రరీ సౌకర్యం కలదని అలాగే కళాశాలకు విశాలమైన ఆటస్థలం ప్రశాంతమైన వాతావరణంలో విద్యాబోధన అందించబడుతుందని ,డిగ్రీ ఆన్లైన్ అడ్మిషన్స్ నిర్వహణ కొరకు దోస్తు కోఆర్డినేటర్ వేముల రమేష్ గారిని సంప్రదించాలని, అడ్మిషన్లలో సమస్యలు నివారణకు దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్, డిగ్రీ కళాశాల మహాదేవ పూర్ నందు పరిష్కరించుకోవాలని విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు

## గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి

### సిద్దిపేట జిల్లా పంచాయతీ అధికారి ఏ. రవీందర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 16 :సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని ఐఓసీ కార్యాలయంలో గురువారం రోజున మూడు హుస్నాబాద్, అక్కన్నపేట కోహెడ మూడు మండలాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సిద్దిపేట జిల్లా పంచాయతీ అధికారి ఏ. రవీందర్ డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వేసవి కాలం ఉండడంతో గ్రామాల్లో త్రాగునీటి సరఫరా ఇబ్బంది కాకుండా చూడాలని, ప్రజలు రోగాల బారిన పడకుండా గ్రామాలలో పారిశుధ్యం నిర్వహణ రెగ్యులర్ గా చేయాలన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ రికార్డులు నిర్వహణ సరిగా చేయాలని,15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగంపై పంచాయతీ కార్యదర్శులు మార్గదర్శకాలు జారిచేశారు. ప్రభుత్వం నిర్వహించే అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ మండల పంచాయతీ అధికారి జి .మోహన్, శివ, నగేష్,అక్కన్నపేట మండల పంచాయతీ అధికారి, రవీందర్ రెడ్డి, కోహెడ మండల పంచాయతీ అధికారి, మరియు మూడు మండలాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ వనిత వీరభద్ర నూతన అధ్యక్షురాలిగా భవాని ప్రమాణ స్వీకారం

### - ముఖ్య అతిథిగా హాజరైన డీసీసీ వైస్ ప్రెసిడెంట్ కూన శ్రీనివాస్ గౌడ్

### -ఆర్యవైశ్యులు సేవాగుణంలో ఆదర్శప్రాయులు: కూన శ్రీనివాస్ గౌడ్

గాజులరామారం, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర):గాజులరామారం డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ వాసవి క్లబ్ వనిత వీరభద్ర అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఏకగ్రీవ ఎన్నిక.. ఉత్సాహంగా ప్రమాణ స్వీకారం:

వాసవి క్లబ్ వనిత వీరభద్ర నూతన అధ్యక్షురాలిగా భవాని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమెతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన భవానికి, వారి బృందానికి కూన శ్రీనివాస్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

సేవా రంగంలో ఆర్యవైశ్యుల పాత్ర అనన్యం:

ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులు



వ్యాపార రంగంలోనే కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. "కులం, మతం అనే వివక్ష లేకుండా ఆపదలో ఉన్న వారికి సాయం చేసే గొప్ప గుణం ఆర్యవైశ్యులది అన్నారు. వాసవి క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు జరగాలి అని పేర్కొన్నారు. మా వంతు సహకారం ఎల్లప్పుడూ క్లబ్ అసోసియేషన్‌కు ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం నూతన అధ్యక్షురాలు భవాని, కార్యవర్గ సభ్యులు కలిసి ముఖ్య అతిథి కూన శ్రీనివాస్ గౌడ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు సముద్రాల కృష్ణమూర్తి, ప్రదీప్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, తోసిపు, క్లబ్ సభ్యులు, స్థానిక నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూములు అన్యాక్రాంతం ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం

### తదితరులు పట్టించుకోని సంబంధిత అధికారులు



విజన్ ఆంధ్ర , హత్నూర : ప్రభుత్వ భూములు కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులు కంపెనీ యాజమాన్యాలతో కుమ్మక్కై భూములను ధారాదత్తం చేస్తున్నారని హత్నూర బీజేపీ మండల అధ్యక్షులు నాగప్రభు గౌడ్ అన్నారు దౌల్తాబాద్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ

హత్నూర బోర్పట్ల గ్రామంలో ప్రాథమిక సహకార సంఘానికి కేటాయించిన 2 ఎకరాల భూమిలో అరబిందో పరిశ్రమ గ్రామ శివారులో పరిశ్రమ వారి సరిహద్దు గోడను కూల్చి సహకార సంఘము భూమిలో అక్రమంగా దాదాపు 10 పిల్లర్స్ తో భారీ భవనం కట్టే ప్రయత్నం చేస్తుందని సహకార సంఘ సి.ఓ శ్రీనివాస్ గారితో స్థానిక యువకులు బిజెపి నాయకులు హత్నూర ఎస్సై గారికి ఫిర్యాదు చేసి తహశీల్దార్ గారికి ఫిర్యాదు చేయడానికి వస్తే మిషైన్ కేసులు పెడతా అని పూర్తిగా కంపెనీ యాజమాన్యాలతో అనుకూలంగా వ్యవహరిస్తున్న తీరు చాలా బాధాకరం అని పేర్కొన్నారు గతంలో బోర్పట్ల నేరేటి కుంటలో కట్టిన వీ బ్లాక్ ను సర్వే చేయడంలో తహశీల్దార్ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు స్థానిక బోర్పట్ల సర్పంచ్ అక్రమాలకు పాల్పడితే ఊరుకోబోమని తెలిజేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ బోర్పట్ల నాయకులు తలారి మల్లేష్ పాటిమీది శ్రీశైలం రాకేష్ నరేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేసిన సర్పంచ్ కావేరి

గాదిగూడ, ఏప్రిల్ 16(విజన్ ఆంధ్ర):ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన మండల స్థాయి సమావేశంలోఅర్హులైన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి సర్పంచ్ బానోత్ కావేరి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేశారు. అనంతరం మహిళ శిశు సంక్షేమ శాఖ వారు గర్భిణీ మహిళలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీఏల్పీవో ప్రభాకర్, తహసీల్దార్ జాడే రాజలింగు,ఎస్సై శ్రీ సాయి,ఎంపీడీఓ రాథోడ్ గంగా సింగ్,ఆర్ డబుల్యూ ఎస్ డీఈ శ్రీనివాస్,ఎంఈఓ మానే మనోహర్,ఐసీడిఎస్ సీడీపీఓ శారద,సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు సత్యం, సర్పంచులు తుడుసం రేణుక బాయి,నాగోరావు,జాదవ్ పరమేశ్వర్,చౌహన్ దిగంబర్,సకారం రాథోడ్,రాథోడ్ ఉషా,రమేష్,పేందూర్ లక్ష్మణ్,కుమ్ర ధర్మూ, పిఏఎస్ సీ మాజీ చైర్మన్ సురేష్ ఆడే,భాజపా మండల అధ్యక్షుడు బిక్షపతి,సయ్యద్ ఖాసిం,హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు సుల్తాన్ ఖాన్,దళితరత్న శ్రావణ్,ప్రజా ప్రతినిధులు పంచాయితీ కార్యదర్శులు,అంగన్వాడీలు,ఆశ వర్కర్లు, మహిళలు,యువకుల వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.



## బీజేపీ నాయకుల పుట్టినరోజు వేడుకలు

చేవెళ్ల,ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర): పుట్టినరోజు సందర్భంగా నాయకులు మరింత ప్రజాసేవ చేయడంతో పాటు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని కోరుకుంటున్నాం అని బీజేపీ సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, కుంచం శ్రీనివాస్, డా. మల్గారి వైభవ్ రెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ యువ నాయకులు గోటూరి శంకర్ గౌడ్, సందీప్‌ల పుట్టినరోజు సందర్భంగా గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువ నాయకులు పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషి అభినందనీయమని వివరించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యల విషయంలో ఎప్పటికప్పుడు స్పందిస్తూ ముందుండాలని సూచించారు. నాయకులు దీర్ఘాయుష్షుతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జైపాల్ రెడ్డి, సాయి చరణ్, అభిషేక్ రెడ్డి, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, వెంకటేష్ పాగ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

